# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 130 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 16 - మే - 2025


## ప్రయాణికులపై మెట్రో బాదుడు


2

- ప్రయాణికులపై హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఛార్జీల వడ్డింపునకు రంగం సిద్ధమైంది.
- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది.
- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది.

హైదరాబాద్, మే 15: మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికులకు ఎల్ అండ్ టీ సంస్థ షాకింగ్ న్యూస్ చెప్పింది.

## సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు
- గురువారం వైభవంగా ప్రారంభమైన పుష్కరాలు
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, 86 గదుల వసతి సముదాయాన్ని ప్రారంభించిన సీఎం


వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 86 గదుల నూతన వసతి సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున

## మోదీ, నితీశ్... చాతనైతే నన్ను ఆపండి


2

బీహార్ లో రాహుల్ గాంధీ పర్యటన

దర్భంగాలో కాంగ్రెస్ అగ్రనేతను అడ్డుకున్న పోలీసులు

విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారిందన్న రాహుల్

ఢిల్లీ: బీహార్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ లపై ధ్వజమెత్తారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో విద్యార్థులతో 'శిక్షా న్యాయ్ సంవాద్' పేరిట తలపెట్టిన ముఖాముఖి కార్యక్రమానికి వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల ఆటంకాలను అధిగమించి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ, బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్ వెలుపల ఈ ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, రాహుల్ గాంధీ పట్టువీడకుండా,

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ పెట్టొచ్చా..?

### ప్రథమ మహిళ ప్రశ్న


2

- కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?'
- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం
- 'రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు

ఢిల్లీ: రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్ లైన్ విధిస్తూ ఇటీవలే సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించిన

## రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

### ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు

- రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం
- సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

## వీరయ్యచౌదరి కుటుంబాన్ని పరామర్శించిన లోకేశ్


2

- వీరయ్యచౌదరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ
- యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని

అమరావతి : ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను

## మోదీని అనుకరించారంటూ పాక్ ప్రధానిపై నెటిజన్ల సెటైర్లు

- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్ ఆర్మీ బేస్ సందర్శన
- మోదీ ఆదంపూర్ ఎయిర్‌బేస్ పర్యటన మరుసటి రోజే ఈ ఘటన
- "భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది"
- మోదీని కాపీ కొట్టారంటూ షెహబాజ్‌పై నెటిజన్ల తీవ్ర ట్రోలింగ్
- 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు.



ఢిల్లీ: పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. ఆయన సియాల్‌కోట్‌లోని ఒక సైనిక స్థావరాన్ని సందర్శించడమే ఇందుకు కారణం. భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆయన అనుకరించారంటూ నెటిజన్లు మీమ్స్, వ్యంగ్యాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. ఈ పరిణామం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి సైనికులతో ముచ్చటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు. దీనికి మరుసటి రోజే, బుధవారం, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించారు. భారత దాడుల్లో దెబ్బతిన్నట్లు చెబుతున్న సైనిక స్థావరాన్ని ఆయన పరిశీలించి, అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ రెండు పర్యటనల మధ్య సారూప్యతను గమనించిన నెటిజన్లు షెహబాజ్ షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. మోదీ చర్యలను షెహబాజ్ అనుకరించారంటూ సామాజిక మాధ్యమాల్లో

## జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..


2

- తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని,
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు.

హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ప్రకటించింది. తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ

## పాక్ పై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్

- పాక్ గగనతల రక్షణను ఛేదించి ఉగ్ర స్థావరాలపై విజయవంతమైన దాడులు
- కీలకపాత్ర పోషించిన స్వదేశీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, దేశీయ తయారీ ఆయుధాలు
- పాకిస్థాన్ దుందుడుకు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టడమే
- భారత ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్ర నైపుణ్యానికి, సాంకేతిక ఆధిక్యతకు నిదర్శనమని ప్రభుత్వం ప్రకటించింది.


2

ఢిల్లీ: భారత రక్షణ రంగ స్వదేశీ పరిజ్ఞానం మరోసారి తన సత్తా చాటింది. పాకిస్థాన్ దుందుడుకు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా, శత్రు భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై విజయవంతమైన దాడులు నిర్వహించడంలో దేశీయంగా అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు కీలక పాత్ర పోషించాయి. ఈ పరిణామాలు భారత సాంకేతిక సామర్థ్యానికి, వ్యూహాత్మక ప్రణాళికకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

### పాక్ గగనతల రక్షణ ఛేదనలో భారత నైపుణ్యం

మే 7న, కేవలం 23 నిమిషాల వ్యవధిలో, భారత వాయుసేన (ఐఏఎఫ్) పాకిస్థాన్ వద్ద ఉన్న చైనా తయారీ గగనతల రక్షణ (ఏడీ) వ్యవస్థలను ఏమార్చి, వాటిని పనిచేయకుండా జామ్ చేసి, తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించింది.

## మోదీని అనుకరించారంటూ
# పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

జోకులు పేలుతున్నాయి. "భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది" అని కొందరు ఎద్దేవా చేయగా, "ఓటమిని కూడా వేడుకగా జరుపుకుంటారా?" అంటూ మరికొందరు విమర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలోనూ పాకిస్థాన్, భారత్ తీసుకున్న పలు నిర్ణయాలను అనుకరించిన సందర్భాలు న్నాయని నెటిజన్లు గుర్తుచే స్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయులకు వీసాల రద్దు, ఆ దేశ హైకమిషన్ కార్యాలయంలో దౌత్య సిబ్బంది తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత వంటి చర్యలను ప్రకటించింది. దీని తర్వాత కొద్ది రోజులకే పాకిస్థాన్ కూడా దాదాపు అవే తరహా నిర్ణయాలను ప్రకటించింది. వాఘా సరిహద్దును మూసివేయడం, భారత దౌత్య సిబ్బందిని తగ్గించడం, భారతీయులకు వీసాలు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంది. అప్పుడు కూడా పాకిస్థాన్‌పై ఇలాగే విమర్శలు వెల్లువెత్తాయి.

## మోదీ, నితీశ్...
# చాతనైతే నన్ను ఆపండి

పోలీసుల అడ్డంకులను దాటుకుని హాస్టల్‌లోకి ప్రవేశించారు. అక్కడ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని "డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్" (డబుల్ ఇంజిన్ మోసపూరిత ప్రభుత్వం) అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లను ఉద్దేశించి రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. "నితీశ్ జీ, మోదీ జీ, ఆపగలిగితే ఆపండి. కులగణన తుఫాను సామాజిక న్యాయం, విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది," అని ఆయన హిందీలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. "బీహార్ పోలీసులు నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కానీ వారు నన్ను ఆపలేకపోయారు, ఎందుకంటే మీ (మైనారిటీ వర్గం) శక్తి నన్ను కాపాడుతోంది. దేశంలో కులగణన చేపట్టాలని మేము ప్రధాని మోదీకి చెప్పాం. మీ ఒత్తిడి వల్లే ప్రధాని మోదీ కులగణన ప్రకటించారు. మీ ఒత్తిడికి భయపడి ఆయన రాజ్యాంగాన్ని నుదుటిపై పెట్టుకున్నారు. కానీ వారి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనారిటీలకు వ్యతిరేకమైనది. ఇది అదానీ-అంబానీల ప్రభుత్వం, మీది కాదు," అని రాహుల్ గాంధీ ఆరోపించారు. "భారత్‌లో, బీహార్‌లో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, మీకు దక్కాల్సినవన్నీ అమలు చేస్తామని నేను హామీ ఇస్తున్నాను," అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ప్రశ్నిస్తూ, "బీహార్‌లోని ఎన్డీయే 'డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్' నన్ను అంబేద్కర్ హాస్టల్‌లో దళిత, వెనుకబడిన విద్యార్థులతో సంభాషించకుండా అడ్డుకుంటోంది. విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారింది? నితీశ్ జీ, మీరు దేనికి భయపడుతున్నారు? బీహార్‌లో విద్య, సామాజిక న్యాయం పరిస్థితిని దాచిపెట్టాలనుకుంటున్నారా?" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో నిలదీశారు. "భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ఇది రాజ్యాంగం ద్వారా నడుస్తుంది, నియంతృత్వం ద్వారా కాదు! సామాజిక న్యాయం, విద్య కోసం మా గొంతును వినిపించకుండా ఎవరూ మమ్మల్ని ఆపలేరు," అని ఆయన మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు
# డెడ్‌లైన్ పెట్టొచ్చా..? ప్రథమ మహిళ ప్రశ్న

విషయం తెలిసిందే. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా స్పందించారు. ఈ మేరకు రాష్ట్రపతి, గవర్నర్‌కు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ పెట్టొచ్చా..? అని ప్రశ్నించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు కోర్టు తీర్పు ఎలా ఇచ్చిందన్నారు. 'రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు..? సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు.. కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?' వంటి రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద పలు ప్రశ్నలు వేసినట్లు ఇండియా టుడే నివేదించింది. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది.

### రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు ఇవే..

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి? రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు? సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా? రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా? రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా?

## సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన
# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

రాశిలోకి ప్రవేశించి పుష్కర కాలం ఆరంభమైనప్పటికీ, కాళేశ్వరం ఆలయ అర్చకుల సూచన మేరకు గురువారం సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడం మొదలుపెట్టారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పుష్కరాలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతాయి. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు వివిధ కళా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తుల వసతి కోసం రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ సిటీని కూడా నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, స్నానఘట్టాల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ వంటి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పుష్కరాల సమయంలో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## జూన్ 2న తెలంగాణ జాగృతి
# ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..




తెలంగాణ జీవనశైలి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు యువతలో సాహితీ స్పృహను, చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తాత్వికతను, చరిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సహనశీలతను, సమగ్రతను, సమాజంలో ఉండే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు తమ కలాలకు పదును పెట్టాలని కవిత పిలుపునిచ్చారు. పాల్గొన దలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలి. తెలుగు, హిందీ ఇంగ్లీష్, ఉర్దూలలో కవితలు వినిపించవచ్చు. నమోదు చేయించుకోవడానికి కవులు తమ వివరాలతో ఈ నెల 26 లోపు కు మెయిల్ చేయాలి. కవులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ చరిత్రను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని, ఆ పరంపరను కొనసాగించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గోల్కొండ కవుల సంచిక ద్వారా సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ రచయితలు, కవులు, కవయిత్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే, జానపదానికి గౌరవం దక్కడం కోసం జీవితాంతం కృషి చేసిన బిరుదురాజు శత జయంతి కు రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వలేదని, గొప్ప కవులు, కళాకారులు సమాజానికి చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు కాంచనపల్లి, వనపట్ల సుబ్బయ్య, ఘనపురం దేవేందర్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, మనోజ్ గౌడ్, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

మొదటి పేజి తరువాయి



సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి. వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి.

6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:

1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా - రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు

2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా - రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు

3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా - రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు

4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు

5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:

6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు

7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా - రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు

8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:

9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా - రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు

10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా - రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

ఎనర్జీ డిపార్ట్‌మెంట్:

11) నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా - రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు

12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవే ట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు

13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా - రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు

14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

టూరిజం డిపార్ట్‌మెంట్:

15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి - రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు

16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి - రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు

17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం - రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

ఐటీ డిపార్ట్‌మెంట్:

18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు

19) సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా - రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# పాక్ పై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్

మొదటి పేజి తరువాయి



పాకిస్థాన్ హెచ్‌క్యూ-9 క్షిపణి బ్యాటరీలు, రాడార్ వ్యవస్థలు భారత దాడిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. ఇది భారత ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్ర నైపుణ్యానికి, సాంకేతిక ఆధిక్యతకు నిదర్శనమని ప్రభుత్వం ప్రకటించింది.

శత్రు దాడుల తిప్పికొట్టడంలో స్వదేశీ వ్యవస్థల విజయం

గత వారం తీవ్ర ఉద్రిక్తతల మధ్య, పాకిస్థాన్ ప్రతీకారంగా ప్రయోగించిన పలు క్షిపణులు, డ్రోన్లను భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా నిర్వీర్యం చేసింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణులు, టర్కీ మూలాలున్న బైకర్ యిహా కమికాజే డ్రోన్లు, అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్ల వంటి అత్యాధునిక విదేశీ ఆయుధాలను పాక్ ప్రయోగించినప్పటికీ, భారత స్వదేశీ గగనతల రక్షణ నెట్‌వర్క్ ముందు అవి దిగదుడుపే అయ్యాయి.

ఆపరేషన్ సింధూర్: స్వదేశీ సాంకేతికతకు పెద్ద పీట

'ఆపరేషన్ సింధూర్'లో భాగంగా, ఐఏఎఫ్ యొక్క పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఏసీసీఎస్), ఆర్మీకి చెందిన 'ఆకాశ్‌తీర్' వ్యవస్థలు కీలకపాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్) అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్, వివిధ రాడార్లను, గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థలను అనుసంధానించి, గగనతల వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అందించింది. "ఆకాశ్‌తీర్ వ్యవస్థ వినియోగదారుల అంచనాలను మించి పనిచేసి, ప్రస్తుత ఘర్షణ సమయంలో భారత్‌కు పటిష్టమైన వాయు రక్షణ కల్పించింది" అని బీఈఎల్ 'ఎక్స్' లో పేర్కొంది.

ఆకాశ్ అదుర్స్

ఈ బహుళ అంచెల రక్షణ కవచంలో స్వదేశీ 'ఆకాశ్' క్షిపణి వ్యవస్థ (25 కి.మీ. పరిధి) ప్రముఖ పాత్ర పోషించింది. దీనితో పాటు రష్యాకు చెందిన ఎస్-400 'ట్రయంఫ్', ఇజ్రాయెల్‌తో సంయుక్తంగా అభివృద్ధి చేసిన బరాక్-8, పెచోరా క్షిపణులు, ఎల్-70 గన్‌లు, ఇగ్లా-ఎస్ క్షిపణులు, సమీకృత డ్రోన్ గుర్తింపు, నిరోధక వ్యవస్థలు కూడా ఈ నెట్‌వర్క్‌లో భాగమే. ఈ స్వదేశీ, విదేశీ వ్యవస్థల సమన్వయం మే 9, 10 తేదీలలో పాక్ వాయుసేన దాడుల నుంచి భారత వైమానిక స్థావరాలు, లాజిస్టిక్ కేంద్రాలను కాపాడటంలో విజయవంతమైంది. ఇస్రోకు చెందిన కనీసం 10 ఉపగ్రహాలు కూడా నిరంతర పర్యవేక్షణలో పాలుపంచుకున్నాయి.

కచ్చితమైన దాడులు, స్వదేశీ ఆయుధాల వినియోగం

కాల్పుల విరమణకు ముందు, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది వైమానిక స్థావరాలు, రాడార్ సైట్లపై భారత్ కచ్చితమైన దాడులు చేసింది. ఇందులో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇతర సుదూర శ్రేణి స్వదేశీ గైడెడ్ ఆయుధాలు, డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. ఈ దాడులన్నీ భారత ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, అత్యంత ప్రభావవంతంగా, రాజకీయంగా సమతుల్యంగా జరిగాయని ప్రభుత్వ ప్రకటన వివరించింది.

రక్షణ స్వదేశీకరణకు లభించిన ధృవీకరణ

'ఆపరేషన్ సిందూర్' కేవలం వ్యూహాత్మక విజయమే కాదు, భారత రక్షణ స్వదేశీకరణ విధానాలకు లభించిన గొప్ప ధృవీకరణ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గగనతల రక్షణ వ్యవస్థలు మొదలుకుని... డ్రోన్లు, కౌంటర్-యూఏఎస్ సామర్థ్యాల నుంచి నెట్-సెంట్రిక్ యుద్ధ తంత్ర వేదికల వరకు, ప్రతిచోటా స్వదేశీ సాంకేతికత తన సత్తా చాటింది. అరాచక యుద్ధ రీతికి ఇది ఒక బ్యాలెన్స్ డ్ సైనిక ప్రతిస్పందన అని, భారత్ తన సొంత ఆవిష్కరణలు, దృఢమైన ప్రభుత్వ మద్దతు, స్వదేశీ ప్రజల ప్రతిభతో ఎలాంటి సవాల్‌కైనా సన్నద్ధంగా ఉందని ఈ ఆపరేషన్ నిరూపించింది.

# ప్రయాణికులపై మెట్రో బాదుడు

మొదటి పేజి తరువాయి



మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్ఠంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టుకుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తుంది. అందులో భాగంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించింది. దీంతో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే.

# వీరయ్యచౌదరి కుటుంబాన్ని పరామర్శించిన లోకేశ్

మొదటి పేజి తరువాయి



మంత్రి నారా లోకేశ్? పరామర్శించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేశ్? ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య సతీమణి సుచిత్ర, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్యతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని మంత్రి అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామని వీరయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఈ కేసులో 9 మంది నిందితులను అరెస్ట్: టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. గ్రామంలో ఆధిపత్య పోరే ఈ హత్యకు ప్రధాన కారణమని తేల్చారు. ఈ కేసులో 9 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ మీడియాకు వెల్లడించారు. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన టీడీపీ నేత వీరయ్య చౌదరి రాజకీయంగా, ఆర్థికంగా రోజురోజుకు ఎదగడం చూసి అదే గ్రామానికి చెందిన వేరే వర్గం సహించలేకపోయింది. మరోవైపు తాము చేసే కార్యకలాపాలకు ఆయన అడ్డుతగులుతున్నాడని వారు రగిలిపోయారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఆళ్ల సాంబయ్య అలియాస్ సిద్ధాంతికి వీరయ్య చౌదరికి రాజకీయ కక్షలతో పాటు ఇసుక వ్యవహారంలోనూ విభేదాలున్నాయి.

# సంపాదకీయం

## అందాల పోటీలు అనేక సవాళ్లు

హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు, అధికారుల్లో అత్యుత్సాహాన్ని, ఆలోచనాపరుల్లో కొంత కలవరాన్ని కలిగిస్తున్నాయి. ఈ పోటీలకు పెద్ద ఖర్చు పెట్టడం లేదనీ, పైగా దీని ద్వారా తెలంగాణాలో టూరిజం పెరుగుతుందని ప్రభుత్వం అంటోంది. డబ్బు తక్కువైన రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులని ఆహ్వానించటానికి పడే తంటాల్లో ఇదీ ఒకటని అర్థం చేసుకుందాం అనుకున్నా, అంతకుమించి గత ప్రభుత్వం చేయలేనిది తామేదో కొత్తది చేసి, తామెంత గొప్ప వాళ్ళమో నిరూపించుకోవాలన్న కోరికే ఇక్కడ ఎక్కువ కనిపిస్తోంది. మిస్ వరల్డ్ నిర్వాహకులు దీనివల్ల ఆడవాళ్ళలో 'స్ఫూర్తి' పెరుగుతుందని ప్రకటించారు. కానీ, ఈ కార్యక్రమం ప్రధానంగా మగవాళ్ళలోనే ఎక్కువ స్ఫూర్తిని నింపుతోందని మీడియా రిపోర్టులు చూస్తే తెలుస్తుంది. దక్షిణాది రాష్ట్రాల్లో మానవ అభివృద్ధి సూచికలో, ముఖ్యంగా చదువు, ఆరోగ్యంలో వెనకబడి, అన్ని రకాల హింసనీ ఎక్కువగా ఎదుర్కొంటున్న సాధారణ తెలంగాణ మహిళలకి, రాజకీయాలు, ఉద్యోగాలు, పరిశ్రమల్లో వాటా లేనట్లే ఈ ప్రపంచ సుందరి పోటీలని టీవీలలో చూడటం తప్ప ఏమీ దొరకదు. వాళ్ళకేమీ సౌందర్య పిపాస తక్కువ లేదు. ఉన్నంతలో మంచిగా తయారవుతారు. చీరల రంగులు, జాకెట్ల డిజైన్లు, మ్యాచింగ్ నగల విషయంలో అన్ని సమూహాల స్త్రీలకీ, తమ స్థోమతని బట్టి కావాల్సినంత ఆసక్తి ఉంది. అదే లేకుంటే ఇన్ని రకాల దుకాణాలు, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, గల్లీ చివర మగ్గం వర్క్ షాపులు పెరిగేవి కాదు. ఈ గల్లీ ఫ్యాషన్ ప్రపంచంలో భర్తలు, మగవాళ్ల కంటే, తోటి ఆడవాళ్ళ ప్రశంసలే ప్రధానం. తెలుగు సినిమాలు ఆడవాళ్లకి ఉండాల్సిన ప్రధాన గుణం అందం అనీ, వాళ్ళు కేవలం మగవాళ్ళ కోసమే అందంగా తయారవుతారనీ దశాబ్దాలుగా అందర్నీ నమ్మించటానికి ప్రయత్నిస్తున్నాయి. 20వ శతాబ్దం మధ్యలో చదువులు, ఉద్యోగాల కోసం పరదా నుంచి బయటకొచ్చిన ఆధిపత్య కుల స్త్రీలకి ఆధునిక సంస్కృతి తొడిగిన కొత్త పరదాల్లో ఒకటి అందం. చీర, దాన్నుండి కనీ కనిపించకుండా అతి సన్నటి నడుము, పెద్ద జడ, బొట్టు ఉండే స్త్రీ శరీర రూపాన్ని తెలుగు సౌందర్యానికి ప్రతీకగా చేసిన బాపు బొమ్మ కొన్ని తరాల ఊహల్ని నిర్దేశించింది. ఓల్గా రాజకీయ కథలు, స్త్రీవాద కవిత్వం స్త్రీల జీవితాలని ఇటువంటి ఊహలు ఎంత బలంగా నియంత్రిస్తాయో వివరంగా విశ్లేషించినప్పటికీ, వాటి ప్రభావం చదువుకుని ఆలోచించే ప్రజలకే పరిమితమైంది. తెలుగు సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు, కొద్ది మినహాయింపులతో, స్త్రీలు = అందం అనే మూసలోనే బందీగా ఉండిపోయాయి. హీరోయిన్ల శరీర కొలతల గురించి బహిరంగంగా మాట్లాడటం, 'మిల్కీ బ్యూటీ', 'అందాలు ఆరబోయటం', 'నడిచొచ్చిన అందం' అంటూ వర్ణించటం ఇప్పటికీ తెలుగు సినిమా పరిశ్రమ రోజువారీ పదజాలంతో భాగం.ఇలా ఆడవాళ్ళని అందమైన శరీరాలుగా మాత్రమే చూసే భావన 1990లో జరిగిన ప్రపంచీకరణ తర్వాత వస్తు ప్రధాన సంస్కృతిలో బాగా ఊపందుకుంది. 1990 లలోనే సుస్మితా సేన్, ఐశ్వర్యరాయ్ ప్రపంచ సుందరీమణులు అయ్యారు. గత ఇరవయ్యేళ్ళల్లో వస్తువుల ఉత్పత్తితో పాటు వాటిని అమ్ముకోవటానికి స్త్రీల అందం ఒక ప్రధాన వనరుగా మారింది. ఈ సంస్కృతిలో అందమనే భావన కూడా రూపాంతరం చెందింది. అప్పటి వరకూ పుట్టుకతో వచ్చిన శరీర సౌందర్యం కొంతమంది ఆడవాళ్ళకి పెళ్లి కోసం పనికొచ్చేది. అందాన్ని ఆడవాళ్ళందరికీ తప్పకుండా ఉండాల్సిన గుణాల్లో ఒకటిగా మార్చింది మార్కెట్. అందానికి ఒక కొత్త మూసని తయారు చేసింది. శరీరంపై ఒక్క వెంట్రుక లేకుండా, గీసిన కనుబొమలు, నల్లటి జుట్టు, సన్న ముక్కు, తెల్లటి చర్మం, ఎర్రని పెదవులు కలిగి ఉండటం దీనిలో భాగం. అత్యధిక శాతం భారతీయ స్త్రీలు దీనిలో ఇమడరు. చక్కగా కనిపించాలనే వారి సహజమైన కోరికని మార్కెట్ సంస్కృతి వాళ్ళ బలహీనతగా రూపుదిద్దింది. మా ఉత్పత్తులు వాడితే మీరు అందంగా తయారవుతారు అంటూ ఊదరగొట్టింది. అంతే కాదు, అందంగా ఉంటేనే సంతోషం, ఉద్యోగం, కెరీర్ అన్నీ సాధ్యమవుతాయనే సరికొత్త సక్సెస్ నమూనాని సమాజంలో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో అందాల పోటీలు ప్రపంచ స్థాయి నుండి సాధారణ కాలేజీ ఫెస్టివల్‌లో భాగంగా మారితేబీ చర్మ సౌందర్య ఉత్పత్తులు, మేకప్ సామాగ్రి అనేకమంది విద్యార్థులు, ఉద్యోగినుల నెలవారీ సామాన్లలో భాగమయ్యాయి. తెల్ల జుట్టు ఉండే ఆడవాళ్లు సినిమాలు, సీరియళ్లలోనే కాదు, నిజ జీవితంలో కూడా కనిపించటం మానేశారు. మార్కెట్ సంస్కృతిని తీవ్రంగా విమర్శించే వాళ్ళు కూడా దీని నుంచి బయట పడలేనంత లోతుగా ఈ సౌందర్య భావజాల ప్రభావం వ్యాపించింది. ఈ నిర్దేశిత సౌందర్య నమూనా నుండి పక్కకి జరిగితే చాలు, దాన్నొక జీవిత వైఫల్యంగా చూడటం మొదలైంది. అయితే, సౌందర్య భావజాలం కేవలం శరీరం బయట ఆగిపోదు, లోపలికి ఇంకుతుంది. అది ఆడవాళ్ల ఆంతరంగిక చూపులో భాగంగా మారి, వాళ్ళు తమని తాము అంచనా వేసుకునే తీరునీ, ఆత్మవిశ్వాసాన్నీ ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం టీనేజీ అమ్మాయిలు, యువతులలో తీవ్రంగా కనిపిస్తుంది. ఈ సౌందర్య మూసల్లో ఇమడటానికి అమ్మాయిలు తిండి మానెయ్యటంతో వారిలో అనేక శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఇంటర్నెట్ పుణ్యమాని నగరాలకి పరిమితమైన ఈ రుగ్మతలు అన్ని చోట్లకీ పాకాయి. ముప్పై ఏళ్ల ప్రపంచీకరణ తర్వాత, బ్యూటీ పార్లర్లు ప్రతి గల్లీలో పుట్టుకొచ్చి, అనేకమంది యువతుల జీవితాల్లో సౌందర్య ఉత్పత్తులు భాగమైపోయి, అందం పరిశ్రమగా మారిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ పోటీలని నిర్వహించి కొత్తగా ఏం సాధించాలని అనుకుంటోంది? దీనితో పాటు ఒక సమాజంగా మనం ఇప్పుడు వేరే ప్రశ్నలు కూడా అడగాలి. ఫ్యాషన్ పరిశ్రమలోకి వెళ్లే ఆడవాళ్ళని మినహాయిస్తే, ఈ అందం నమూనాలలో ఇమడలేని

# 'శాంతిదూత' ట్రంప్!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అంత సులభంగా అర్థం కారని ఆయన గల్ఫ్ దేశాల పర్యటన తీరుతెన్నులు చూస్తే తెలుస్తుంది. తాను అధికారంలోకొస్తే పశ్చిమాసియాలో సాగుతున్న 'అంతూ దరీ లేని యుద్ధాలకు' ముగింపు పలుకుతానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఆయన తరచు అనే వారు. ప్రస్తుతం కొనసాగుతున్న నాలుగు రోజుల గల్ఫ్ పర్యటనలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు గమనిస్తే ఆ వాగ్దానాన్ని ఆయన నెరవేర్చదల్చుకున్నట్టు కనబడుతోంది. తన రెండో దశ పాలనలో ట్రంప్ మొదలెట్టిన తొలి విస్తృత విదేశీ పర్యటన ఇది. ఈ ప్రాంతంలోనే ఉన్న ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లకపోవటం ఆయన తాజా వైఖరికి సంకేతం. ఇది ఎన్నాళ్లుంటుందన్నది తెలియక పోయినా చేస్తున్న ప్రకటనలైతే భిన్నంగా ఉన్నాయి. ఇరాన్‌తో అమెరికా 46 ఏళ్లుగా సాగిస్తున్న 'అప్రకటిత యుద్ధం' ఇక కొనసాగనీయరాదన్న అభిప్రాయం ఉందని మంగళవారం సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఆయన ప్రకటించారు. బుధవారం సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్%-% షారాతో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు నెలకొల్పుకొనాలని సలహా ఇచ్చారు. అల్%-%షారాకు గతంలో అల్ కాయిదాతో, ఐఎస్‌తో సంబంధాలుండేవి. ఈ భేటీకి ముందే గల్ఫ్ సహకార మండలి(జీసీసీ) సదస్సులో సిరియాపై ఆంక్షలు ఎత్తేస్తున్నట్టు తెలియజేశారు. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ అలిగినా, మరొకరు అభ్యంతర పెట్టినా ఆయన ఖాతరు చేయదల్చుకున్నట్టు లేరు. గత నెలలో ట్రంప్‌ను కలిసి సిరియాపై ఆంక్షలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వేడుకున్నారు. ఇరాన్ విషయంలో అయితే చాలా చెప్పివుంటారు. సిరియాపై ఆంక్షలు ఎత్తేయటం, ఇరాన్‌తో చెలిమికి సిద్ధపడటం నెతన్యాహూకు ససేమిరా ఇష్టం లేదు. కానీ లీకుల ద్వారా తప్ప నేరుగా తన అసమ్మతిని ఇంతవరకూ తెలియజేయలేదు. ఆ మధ్య ట్రంప్ ఇందుకు భిన్నంగా మాట్లాడారు. అణు ఒప్పందాన్ని అంగీకరించి, శాంతికి సిద్ధపడకపోతే ఇరాన్ భారీ స్థాయి ఒత్తిడులు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. కానీ ట్రంప్ తాజా ధోరణి అందుకు భిన్నంగా ఉంది. ఇరాన్‌తో చెలిమి గురించి ఆయన ఏదో మాటవరసకు అనలేదు. 'ప్రస్తుతం అమెరికాకు అత్యంత సన్నిహిత దేశాలు కొన్ని తరాల కిందట మాపై శత్రుత్వంతో చెలరేగినవే' అని గుర్తుచేశారు. సిరియా, ఇరాన్‌ల విషయంలో తన వైఖరి మారటానికి సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ కారణమని ఆయన జీసీసీ వేదికపైనే ప్రకటించారు కూడా. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదార్లు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతూనే ఉన్నా ఈనెల 5న వారితో అవగాహనకొచ్చారు. స్నేహంలోనైనా, శత్రుత్వంలోనైనా ట్రంప్ తీరే వేరని ఆయన నిర్ణయాలు తెలియజేస్తున్నాయి. మూడేళ్లనాడు అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సౌదీ వచ్చినప్పుడు దేశంలో మానవహక్కులు అడుగంటుతున్న వైనంపై సౌదీ యువరాజును నేరుగా ప్రశ్నించారు. 2018లో జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి ప్రాణం తీయించడాన్ని ప్రస్తావించారు. ఈ మాదిరి హత్యలు తమకు సమ్మతంకావని చెప్పారు. అందుకే కావొచ్చు... ఇప్పుడు ట్రంప్‌కు ఎదురైన స్వాగతసత్కారాల వంటివి బైడెన్‌కు లభించలేదు. సౌదీ గడ్డపై గతకాలపు అమెరికా అధ్యక్షుల్ని నిశితంగా



విమర్శించటానికి ట్రంప్ వెన కాడలేదు. అమెరికన్ సమాజం గురించి కాస్తయినా తెలియనివారు ఎంతో జటిలమైన గల్ఫ్ సమా జాల్లో జోక్యం చేసుకోవటానికి ఎగబడ్డారని వ్యాఖ్యానించటం చిన్న విషయం కాదు. పశ్చిమాసియా దేశాలతో ఎన్ని వేల కోట్ల డాలర్ల ఒప్పందాలు కుదుర్చుకోగలమన్నదే ఆయన ఆరాటంగా కనబడు తోంది. దానికి తగ్గట్టే మంగళవారం సౌదీతో 14,200 కోట్ల డాలర్ల మేర ఆయుధ ఒప్పందంపై సంతకాలయ్యాయి. ఇదిగాక అమెరికాలో 60,000 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు యువరాజు ప్రకటించారు. ట్రంప్ దీంతో సంతృప్తిపడలేదు. దీన్ని లక్ష కోట్ల డాలర్లకు పెంచాలని ఆ వేదికపైనుంచే కోరారు. సౌదీతో అమెరికాకు ఎప్పుడూ మంచి స్నేహసంబంధాలేవున్నా ఈ స్థాయి ఒప్పందాలెప్పుడూ లేవు. ఒక పరిశోధక సంస్థ నివేదిక ప్రకారం 2010%-%20 మధ్య అమెరికాకు సౌదీతో 10,000 కోట్ల డాలర్ల విలువైన ఆయుధ ఒప్పందాలు మాత్రమే కుదిరాయి. స్నేహం పేరుతో అమెరికాను దోచుకుంటున్నారని నాటో భాగస్వామ్య దేశాలైన పాశ్చాత్య మిత్రులపై తరచూ విరుచుకుపడే ట్రంప్...పశ్చిమాసియా దేశాలకు ఏ కష్టమొచ్చినా అమెరికా దృఢంగా నిలబడుతుందని హామీ ఇవ్వటం గమనార్హం. ఇంధన అవసరాల్లోనూ, రక్షణరంగంలోనూ పనికొచ్చే అత్యంత విలువైన లిథియం, కోబాల్ట్‌లతోపాటు థోరియం వంటి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అన్వేషించి అమెరికా చేర్చటానికి సౌదీ%-%అమెరికా ఖనిజ సంస్థల మధ్య ఈ పర్యటనలో 900 కోట్ల డాలర్ల ఒప్పందం కుదరటంతో ట్రంప్ సంతోషానికి పట్టపగ్గాల్లేవు. అందువల్లే పశ్చిమాసియాకు శక్తి మంతమైన సెమీ కండక్టర్ చిప్స్, ఏఐ డేటా సెంటర్లకు పనికొచ్చే కీలక విడిభాగాల ఎగుమతులకు ఆయన పచ్చజెండా ఊపారు. ఇది సంప్రదాయ అమెరికా విదేశాంగ విధానానికి భిన్నం. ఈ పర్యటనలో ట్రంప్ స్వకార్యమూ నెరవేర్చుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దేశ ప్రయోజనాలకూ, అధ్యక్షుడిగా ఆయన నిర్ణయాలకూ చుక్కెదురన్నది విమర్శకుల వాదన. ట్రంప్ సొంత సంస్థకు సారథ్యం వహిస్తున్న ఆయన కుమారులు గత కొన్నివారాలుగా గల్ఫ్‌లో తిష్ఠ వేసి తమ సంస్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారనీ, కుదిరిన ఒప్పందాలన్నీ వారికి మేలు కలిగించేవేననీ అంటున్నారు. ఏది ఏమైనా ట్రంప్ వైఖరి మళ్లీ మారేలోగా పశ్చిమాసియా చక్కబడితే ప్రపంచానికి అంతకన్నా కావాల్సిందేమీ లేదు.

# పీవోకే లేని సిందూరం అసంపూర్ణం



ఆపరేషన్ సిందూర్ తొలి అంకం ముగిసింది. పాకిస్థాన్‌ను భారతసైన్యం కోలుకోలేని విధంగా దెబ్బతీసి, ప్రపంచానికి తన శక్తి ఏమిటో చాటిచెప్పింది. పహల్గాం పరిణామాలు ఇంత దారుణంగా ఉంటాయని పాక్ రాజకీయ ప్రభుత్వం ఊహించలేకపోయింది. తినడానికి తిండే లేని ఆ దేశం యుద్ధానికి తయారుగా లేదు. అయితే, అక్కడ ప్రభుత్వం నామమాత్రమే. అంతా సైన్యం, ఐఎస్‌ఐ చేతుల్లోనే ఉంటుంది. దానికి నిదర్శనం కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత అదే రాత్రి మళ్లీ భారత్‌పై డ్రోన్ దాడులు జరగడం. పాక్ సైన్యాధ్యక్షుడు ఆసిఫ్ మునీర్‌కు విరమణ ఒప్పందం రుచించలేదనడానికి ఆ దాడులే రుజువు. ఆపరేషన్ సిందూర్ సాధించిన విజయమంతా భారత సాయుధ దళాలకే చెందుతుంది. వారు వీర విక్రమ పరాక్రమాలతో పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించారు. ఈ దశలో భారత ప్రభుత్వం సంపూర్ణ విజయానికి ఓ అడుగు దూరంలో వెనకడుగు వేయడం సమస్త భారతావనిని నివ్వెరపరిచింది. అంతర్జాతీయ 'ఒత్తిళ్ల'తో తనకు కావాల్సిందేమిటో స్పష్టం చేయకుండానే వెనుదిరిగింది. ఆశ్చర్యకర విషయమేమిటంటే, కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం. కారణమేదైనా, ఇది పరాయి దేశపు అనవసర జోక్యం. ఉగ్రదేశానికి ఐఎంఎఫ్ సాయం అందకుండా చేయగలిగేంత అధికారం ఉన్నా ఆ పనిచేయని అమెరికా.. భారత్‌ను మాత్రం కాల్పుల విరమణకు ఒప్పించగలిగింది. అమెరికాకు అధ్యక్షుడు ఎవరైనా, వారి లాభమే వారికి ముఖ్యం. అణుబాంబులు వాడకుండా తాను ఉపఖండాన్ని కాపాడానని అమెరికా 'వ్యాపారవేత్త' డొనాల్డ్ ట్రంప్‌కు పిచ్చిమాటలు మాట్లాడే అవకాశం భారతే ఇచ్చింది. ఇక మరో తప్పిదం. పాకిస్థాన్ మనకు భయపడి లొంగిపోయిందని ముందుగా ఒప్పందాన్ని ప్రకటించాం. పాకిస్థాన్ ఎక్కడా వెనక్కి తగ్గినట్టు మాట్లాడలేదు. పాక్ ప్రధాని మాత్రం విజయం తమదేనని, భారత్‌కు తీవ్ర నష్టం కలుగజేశామని తమ పార్లమెంట్‌లో ప్రకటించుకున్నాడు. ఇక్కడ ఎవరి చేయి పైన? ఎవరి చేయి కింద? అని కాదు. ఒక్కటి మాత్రం నిజం. నిశ్చయంగా భారత ప్రభుత్వ ఈ నిర్ణయం ప్రజలకు నచ్చలేదనేది నిర్వివాదాంశం. ఇక మీదట 'ఒక్క గుండు హద్దు దాటినా, అది యుద్ధంగా పరిగణిస్తామ'ని ప్రకటించి ఎంతగా సముదాయింపజూసినా, లక్ష్యం నెరవేరనప్పుడు ఎవరూ సంతృప్తి చెందరు. భారత అమాయకపు ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ, చనిపోయిన ఉగ్రవాదులకు పాక్ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేస్తున్న వైనాలు చూసిన భారత ప్రజలు కేంద్ర ప్రభుత్వ ఉత్తుత్తి బెదిరింపు మాటలతో సంతృప్తి చెందరు. పాకిస్థాన్ పీచమణిచే వేదికను, దశాబ్దాలుగా రగులుతున్న రావణకాష్టాన్నీ ఆర్పే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్న భారత్, కాల్పుల విరమణకు ఒప్పుకొని షరతులు విధించే అవకాశాన్నీ కోల్పోయింది. ప్రస్తుతానికి కొంతకాలం అంతా స్తబ్ధుగా ఉంటుంది. ఈలోపు ఐఎంఎఫ్ ఇచ్చిన డబ్బులతో భారత్ కూలగొట్టిన భవంతులను, ఫ్యాక్టరీలను పునర్నిర్మించుకొని మళ్లీ ఒక పుల్వామానో, ఉరినో, పహల్గాంనో అమలు చేస్తారు. తీవ్రవాదులంతా తిరిగి ఏకం కావడానికి ఈ దౌత్యపరమైన స్తంభన వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఒక్కటి మాత్రం నిజం. మనకు తెలిసినంతవరకూ, తెలియని విషయాలు తెలువకపోయినా పాకిస్థాన్‌కు మాత్రం తీవ్ర నష్టమైతే వాటిల్లింది. కొన్ని విషయాలు బయటికి తెలియకపోవచ్చు కానీ, పాకిస్థాన్ అణుస్థావరం కూడా పాక్షికంగా దెబ్బతిన్నదని, అందులో నుంచి రేడియేషన్ లీకవుతున్నదన్న వార్తలు కూడా అంతర్జాతీయ మీడియాలో వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో పాక్‌కు అణుబాంబు బయటికి తీయడం తప్ప వేరే మార్గం లేదనే నిఘా సమాచారం దృష్ట్యా అమెరికా జోక్యం చేసుకున్నదని వాటి సారాంశం. ఏదేమైనా ఓ ఇరవైయేండ్ల కిందటి భారత సైన్యం, ఈనాటి సైన్యం సామర్థ్యాలను పోల్చలేం. ఇప్పుడు అత్యంత శక్తిమంతమైన ఆయుధాలతో భారత త్రివిధ దళాలు దుర్భేద్యంగా మారిపోయాయి. దాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచదేశాలు కండ్లారా చూశాయి. విచిత్రంగా అమెరికా ఆయుధాలు వాడని ఈ యుద్ధం ట్రంప్ లాంటి వ్యాపారవేత్తకు కంటగింపుగా మారిందనేది కూడా సత్యమే. ఉగ్రవాదులు కర్మాగారాలు నెలకొల్పింది 'మన' భూభాగమైన ఆక్రమిత కశ్మీర్‌లో. అది పూర్తిగా మనలో విలీనమైతేనే మన లక్ష్యం సిద్ధించినట్టు. ఉగ్రవాద నాయకులు హఫీజ్ సయీద్, మసూద్ అజర్, మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం తదితరులను అప్పగిస్తేనే పహల్గాం బాధితులకు ఊరట. ఈ రెండూ లేకుండా ఆపరేషన్ సిందూర్ అసంపూర్ణమే. 1972లో జర్మనీలోని మ్యూనిక్‌లో వేసవి ఒలింపిక్స్ సందర్భంగా 11 మంది ఇజ్రాయెల్ క్రీడాకారులను యూదులనే మత ప్రాతిపదికన పాలస్తీనా తీవ్రవాదులు దారుణంగా ఊచకోత కోశారు. దీనికి తీవ్రంగా స్పందించిన నాటి ఇజ్రాయెల్ ప్రధాని గోల్డా మెయిర్ ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వదలిపెట్టబోమని ప్రతిజ్ఞ చేశారు. ఆ బాధ్యత చేపట్టిన మొసాద్, విదేశాలకు పారిపోయి, వేష భాషలను, గుర్తింపును మార్చుకున్న ఆ తీవ్రవాదులను వెంటాడి, వేటాడుతూ, చివరి తీవ్రవాదిని 1979లో చంపేసింది. ఇజ్రాయెల్ స్వయంగా ప్రకటించేవరకు వాళ్లను ఎవరు చంపారో, ఎందుకు చంపారో ఎవరికీ తెలియదు. ఈ ఆపరేషన్‌కు పట్టిన సమయం దాదాపు ఏడేండ్లు. వాస్తవానికి ఇదే పద్ధతిని ఇప్పుడు భారత్ అవలంబించాల్సి ఉన్నది. భారత గడ్డపై ఇప్పటివరకు జరిగిన అన్నిరకాల ఉగ్రదాడులకు మూలకారకులైన వారిని ఎక్కడున్నా ఇదేరీతిన మట్టుపెడితేనే తీవ్రవాదాన్ని నిర్మూలించగలం. ప్రభుత్వాలు మారినా, కాలం మారినా.. స్థిరంగా ఆపరేషన్‌ను కొనసాగించడం, అందుకు కావాల్సిన స్వయం ప్రతిపత్తి 'రా'కు ఇవ్వడం జరగాలి. భారతదేశం కూడా అంతర్జాతీయంగా, దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చి, పాకిస్థాన్ ఉగ్రవాదులను అప్పగించే చర్యలను ఉధృతం చేస్తూనే ఉండాలి. పరిస్థితులు ఎటునుంచి ఎటుమారినా, ఆక్రమిత కశ్మీర్ మన పరం కానంతవరకు ఉగ్రవాదాన్ని అదుపు చేయడం అసాధ్యం. పాకిస్థాన్‌ను ముక్కలు చేస్తామన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లకాలం ప్రజలను ఏమార్చలేదు. పీవోకేను తీసుకురాలేకపోతే అది బీజేపీకి ఆత్మహత్యాసదృశమే అవుతుంది. దానికి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

# చిన్న నగరాల్లో స్మార్ట్‌ఫోన్స్ హవా!

### మెట్రోలు, బడా నగరాల్లో డిమాండ్ మందగమనం

### కంపెనీలకు రూరల్ సేల్స్ దన్ను

### చౌక, ప్రీమియం 5జీ ఫోన్లకూ మంచి గిరాకీ...





మెట్రోలు, బడా నగరాల వంటి అర్బన్ మార్కెట్లో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పతాక స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ మందకొడిగా మారింది. అయితే, హ్యాండ్‌సెట్ తయారీ సంస్థలకు ద్వితీయ శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాలు ఇప్పుడు ఈ లోటును భర్తీ చేస్తున్నాయి. చౌక ఫోన్లే కాదు.. ప్రీమియం 5జీ ఫోన్ల కొనుగోళ్లకూ కస్టమర్లు తగ్గేదేలే అంటున్నారు. పెద్ద నగరాలను మించి విక్రయాలు నమోదవుతుండటంతో సేల్స్ పెంచుకోవడానికి కంపెనీలు రూరల్ రూట్ ఎంచుకుంటున్నాయి. అంతేకాదు, ఫైనాన్సింగ్ ఆప్షన్ల దన్నుతో సెకండ్ హ్యాండ్ 4జీ ఫోన్లు కూడా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఒకప్పుడు కీప్యాడ్ ఫీచర్ ఫోన్స్ వాడకానికి బాగా అలవాటు పడ్డ గ్రామీణ, చిన్న పట్టణాల ప్రజలు 'స్మార్ట్'గా అప్‌గ్రేడ్ అవుతున్నారు. దీంతో చిన్న నగరాలు, పట్టణాలతో పాటు పల్లెల్లోనూ స్మార్ట్‌ఫోన్లకు డిమాండ్ దూసుకెళ్తోంది. పెద్ద నగరాల్లో స్తబ్ధుగా మారిన సేల్స్‌ను కంపెనీలు అక్కడ పూడ్చుకుంటున్నాయి. దీంతో మొత్తంమీద స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పడిపోకుండా, వృద్ధి సిగ్నల్స్‌కు వీలవుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. '4జీతో పాటు 5జీ మోడల్స్ కూడా అందుబాటు ధరల్లో లభ్యమవుతుండటంతో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఈ ఏడాది అమ్మకాల వృద్ధి భారీగా నమోదుకానుందని టెక్‌ఆర్క్ అడ్వయిజర్ అజయ్ శర్మ చెప్పారు. '2023, 2024 సేల్స్ ట్రెండ్‌ను పరిశీలిస్తే, పెద్ద నగరాలకు మించి టియర్%-%2 నగరాల్లో అమ్మకాలు పుంజుకున్నాయి. ప్రీమియం ఫోన్ల పట్ల ఆసక్తి ఈ నగరాలకూ పాకింది. మరోపక్క, చౌక 5జీ ఫోన్ల దన్నుతో కొన్ని బ్రాండ్‌లు మిగతా కంపెనీల కంటే వేగంగా వృద్ధి చెందుతున్నాయి' అని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్ స్టోర్స్ ద్వారా... చిన్న నగరాలు, పట్టణాల్లో కూడా ప్రజల ఆదాయాలు పెరుగుతుండటంతో పాటు డిజిటల్ టెక్నాలజీ పట్ల అవగాహన, రిటైల్ నెట్‌వర్క్‌లను విస్తరిస్తుండటం వల్ల కస్టమర్లు హై%-%ఎండ్ డివైజ్‌లకు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ఎనలిస్ట్ సుభమ్ సింగ్ తెలిపారు. 'ప్రధాన హ్యాండ్‌సెట్ బ్రాండ్‌లన్నీ ఆఫ్‌లైన్ (రిటైల్ స్టోర్స్) ద్వారా చిన్న నగరాల్లోకి చొచ్చుకుపోతున్నాయి. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) గణాంకాల ప్రకారం 2024లో 15.1 కోట్ల స్మార్ట్‌ఫోన్‌లు అమ్ముడయ్యాయి. 4 శాతం వృద్ధి నమోదైంది. స్టోర్‌లో నేరుగా ఫోన్‌ను చూసి, అనుభూతి చెందే అవకాశం, అలాగే ఈజీ ఫైనాన్సింగ్ ఆప్షన్లతో ఖరీదైన స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లకు వెనకాడటం లేదు' అని సింగ్ వివరించారు. 30 నగరాల్లో నిర్వహించిన మార్కెట్ అధ్యయనం ప్రకారం, బడా నగరాల్లో (టియర్%-%1) వార్షిక అమ్మకాల వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితం కాగా, టియర్%-%2, అంతకంటే చిన్న నగరాల్లో రెండంకెల వృద్ధి నమోదవుతున్నట్లు చెప్పారు. ఫీచర్ ఫోన్స్ కస్టమర్లు అప్‌గ్రేడ్ అవుతుండటం, అనువైన రుణ సదుపాయాల వల్ల తృతీయ శ్రేణి (టియర్%-%3) ప్రాంతాల్లో తమ అమ్మకాలు 19%-%20 శాతం పెరిగాయని హ్యాండ్‌సెట్ బ్రాండ్ టెక్నో సీఈఓ అరిజిత్ తలపాత్ర పేర్కొన్నారు.

### అమ్మకాలు ఫ్లాట్.. ఆదాయాలు జూమ్

కోవిడ్ ముందు నాటి స్మార్ట్‌ఫోన్ అమ్మకాల వృద్ధితో పోలిస్తే ప్రస్తుతం దేశంలో సేల్స్ మందగమనం స్పష్టంగా కనబడుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏటా విక్రయాలు 15 కోట్ల స్థాయికి పరిమితం అవుతున్నాయి. ఈ ఏడాది (2025) అమ్మకాలు ఫ్లాట్‌గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. టాప్‌లేపుతున్న వివో, శాంసంగ్, షావోమి, ఒప్పో, రియల్‌మీ వంటి బ్రాండ్‌లకు ఇది ప్రతికూల సిగ్నల్స్ పంపుతోంది. అయితే, 2024లో దేశీ స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ మొత్తం ఆదాయం ఆల్‌టైమ్ గరిష్ఠానికి (9% వార్షిక వృద్ధి)

## పార్టీ పదవుల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యం కల్పించాలి :- వెంకటరామరాజు



పత్తికొండ :- త్వరలో జరగబోయే సంస్థాగత ఎన్నికలలో జిల్లా మరియు రాష్ట్ర పదవుల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్రమంత్రి నారా లోకేష్ కి విజ్ఞప్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామరాజు తెలిపారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లో ఆయన మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా మరియు రాజకీయంగా బ్రాహ్మణులు చాలా వెనుకబడి ఉన్నామని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని బ్రాహ్మణులందరు కూటమి గెలుపు కోసం కృషి చేశామని తెలిపారు. కనుక జిల్లా మరియు రాష్ట్ర పదవుల్లో బ్రాహ్మణులకు స్థానం కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేశాయ్ కృష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంకే నాగరాజురావు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు త్వరగా కౌలు కార్డు లు పొందండి.



ఆత్మకూరు ఆత్మకూరు మండలంలోని గురువారం శ్రీపతిరావు పేట మరియు కృష్ణాపురం గ్రామాలలో కౌలు రైతుల అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు బి ఆంజనేయ గారు, మండల వ్యవసాయ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని పొలము కౌలుకు వేసుకుంటున్న రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో భూ యజమానులకు మరియు కౌలు రైతులకు కౌలు కార్డుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. కౌలు కార్డు యొక్క కాలపరిమితి కేవలం 11 నెలలు మాత్రమే ఉంటుందని కావున భూ యజమానులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కౌలు కార్డులు పొందడం ద్వారా సబ్సిడీపై విత్తనాలు ,అన్నదాత సుఖీభవ ,పంట నమోదు, పంట బీమా, పంట నష్ట పరిహారం మరియు పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులు అవుతారని కావున గ్రామాలలోని కౌలు రైతులందరూ త్వరగా కౌలు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు లతమ్మ ,రాజశేఖర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది మూర్తుజావలి, నరసింహారావు, రైతు సంఘం అధ్యక్షులు బైరాపురం భాష, మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## పత్తికొండ డివిజన్ లో కురిసిన వర్షం



పత్తికొండ : పత్తికొండ రెవిన్యూ డివిజన్ లో 83.4 మిమి వర్షం కురిసినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కృష్ణగిరి మండలంలో 27.6 మిమి, పత్తికొండ మండలంలో 16.0 మిమి, మద్దికేర మండలంలో 12.4 మిమి, దేవనకొండ మండలంలో 8.6 మిమి, తుగ్గలి మండలంలో 6.4 మిమి, ఆస్పరి మండలంలో 6.2 మిమి, హాలహర్వి మండలంలో 4.2 మిమి, ఆలూరు మండలంలో 2.0 మిమి వర్షం కురవగా చిప్పగిరి మండలంలో ఎలాంటి వర్షపాతం నమోదు కాలేదని వారు తెలిపారు. డివిజన్ లో 83.4 మిమి వర్షం కురవగా, డివిజన్ ఆవేరేజ్ 9.2 మిమి వర్షం కురిసిందని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు..



: నగరంలో పలుచోట్ల ప్రత్యేక పూజలు, అన్నదానాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన జనశ్రేణులు.. ఆ దేవదేవుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో మా ఎమ్మెల్యే జరుపుకోవాలి - సుమన్ బాబు.. తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం జనసేన పార్టీ తిరుపతి ప్రధాన కార్యదర్శి సుమన్ బాబు ఆధ్వర్యంలో.. నాలుగు కాళ్ల మండపం కూడలి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఎన్జీవో కాలనీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాసం నందు.. జనసేన నేతలు 27, 32 వార్డ్ ల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు బాలాజీ, ఆది, సుధాకర్ పవన్, మరియు ప్రవీణ్, చంద్ర, ఉమాపతి, కిరణ్, సాయి లోకేష్, ఈశ్వర్ రెడ్డి తదితరులు.. ఎమ్మెల్యే ను కలిసి పళ్ళు, పూల బొకేలు ఇచ్చి వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమన్ బాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పై, వారి కుటుంబ సభ్యులపై ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో మా ఎమ్మెల్యే జరుపుకోవాలి ఆకాంక్షించారు. తిరుపతిలో ప్రజల పక్షాన జనవాణి కార్యక్రమా నిర్వహించి ప్రజలకు ఏ సమస్యలు ఉన్న, ఆ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ స్థానిక ప్రజలందరికీ మా ఎమ్మెల్యే అందుబాటులో ఉంటూ ప్రతిక్షణం తిరుపతిని అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారని స్పష్టం చేశారు. వారి సొంత నిధులు వెచ్చించి నగరంలో పలుచోట్ల మినరల్ వాటర్ ఆర్వో ప్లాంట్లను నిర్మించారని సుమన్ బాబు చెప్పుకొచ్చారు. అలాంటి మంచి మనసు కలిగిన ప్రజల ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు అంతా మంచే జరగాలని ప్రార్థిస్తున్నామని, సుమన్ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## కార్మిక హక్కులకై. కాపాడుకుందాం.

## హక్కులకై పోరాడుదాం



కర్నూలు : : మే 20 తారీకున దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ లో స్థానిక భగత్ సింగ్ కాలనీ యందు . స్థానిక మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ అనంతరం 20వ తారీకు. సమ్మె సందర్భంగా పోస్టరు రిలీజ్ చేయడమైనది ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగం అమలు లోకి వచ్చి న78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల కు నేడు ముప్పు వాటిలింది కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్లను అమ్ములోకి తెస్తున్నారు రోజు కు 12 గంటల పనిని చట్ట బద్ధం చేస్తున్నారు సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాల ను రద్దు చేసేందుకు కూడా పూనుకున్నది ఉమ్మడి బేర సారాల హక్కులను తొలగించి బి ఎన్ ఎస్ చట్టం ద్వారా నాన్ బేలబుల్ . కేసులుగా మార్చడం పని స్థలాల వద్ద గేట్ మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులనన్నింటినీ తుంగలో కి తొక్కుతున్నారు చట్టాలు అమ లు చెయ్యని యజమానులకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ న4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని మే 20 తారీకున జరిగే సార్వత్రిక సమ్మె లో భావన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. వై శీను. పి మల్లికార్జున.. బాబు. వెంకటేశం. అప్పలకొండ. దుర్గ. అమిత్ భాష. నాగూర్ వలి మలేషి షావలి. నాగ మల్లికార్జున మల్లమ్మ.అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించండి

**అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందించండి**

**ఇంటి పట్టాలు, ఇల్లు, పెన్షన్, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఫ్రీ బస్సు**

**లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించండి**


**బి.ఎన్ కండ్రిగ మండల మీట్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**



: బుచ్చి నాయుడు కండ్రిగ మే 15, సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నేతలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. గురువారం బుచ్చి నాయుడు కండ్రిగ ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో పాటు ఈ ఏడాది జూన్ నాటికి అర్హులైన లబ్దిదారులకు కొత్తగా ఒక లక్ష పై చిలుకు పెన్షన్ లు, ఇంటి పట్టాలు, గృహ నిర్మాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, కుటుంబంలో ఉండే అందరు విద్యార్థులకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు అమలు చేయనుందన్నారు. ఈ పథకాలకు లబ్దిదారుల ఎంపిక విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అదే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఎమ్మెల్యే ఆదిమూలం అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సహకరించి ఎక్కువ మందికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న గ్రామీణ సీసీ రోడ్లు, గోకులం షెడ్డు, పశువుల తొట్టె తో పాటు, స్మశానాలు అభివృద్ధి, ఇతర పర్యాటక అభివృద్ధి, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం, వంతెనలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ఉవ్వెత్తున చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల వెంటబడి పనులు మంజూరు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని, మంజూరైన పనులు త్వరితగతిన ప్రారంభించి, పూర్తి చేసే భాధ్యత మీరు చూసుకోవాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి పార్టీల నేతలకు ఎమ్మెల్యే సూచించారు. తద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని, ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను అధికారులు మండల సమావేశంలో చదివి వినిపించారు. శాఖల వారీ సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు

## నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన బుద్ధ యోగ ఫౌండేషన్ .







ఆత్మకూరు : ప్రభుత్వ పాఠశాలల్లో యోగా ఉపాధ్యాయులుగా నియమిస్తామని లక్షల్లో వసూలు చేసిన బుద్ధ యోగా ఫౌండేషన్ నిర్వాహకులు. గడచిన మూడు సంవత్సరాల నుంచి యోగ ఉపాధ్యాయులకు అందని జీతాలు. ఇంటర్ చదివిన వారికి 18 వేల రూపాయలు,డిగ్రీ చదివిన వారికి 25 వేల రూపాయలు జీతం ఇస్తామని నమ్మ పలికిన బుద్ధ యోగ ఫౌండేషన్ నిర్వాహకులు రాష్ట్రవ్యాప్తంగా బాధిత యోగ ఉపాధ్యాయులు దాదాపు మూడు వేల మంది. యోగ ఉపాధ్యాయుల పేరుతో దాదాపు 60 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు ప్రభుత్వం యోగా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి,చట్టపరంగా బుద్ధ యోగ ఫౌండేషన్ నిర్వాహకులకు కఠినంగా శిక్షించాలి.

**:-జవహర్ . నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు)**

ఆత్మకూరు:రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే యోగా ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలోని,అంబేద్కర్ భవన్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ " ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు యోగ పై విస్తృత ప్రచారం చేయడంతో కొందరు మోసగాళ్ళు తెలివిగా వాడుకొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయూష్ శాఖ ఆదేశాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా తరగతులు ఉచితంగా చెబుతామని గుంటూరుకు చెందిన బుద్ధ యోగ ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ వలి లక్ష్మీనారాయణ నిరుద్యోగులను మోసం చేశారు. ప్రతి జిల్లాలో కార్యాలయాలు ప్రారంభించి,కొంత మంది దలారులను ఏర్పాటు చేసుకొని నిరుద్యోగులకు ఆశ చూపారు.యోగా టీచర్ కు ప్రతినెల 18 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు జీతం వస్తుందని దీనికి మేము గుంటూరులో 45 రోజులు ట్రైనింగ్ ఇస్తామని నమ్మ పలికారు. ఒక్కొక్క అభ్యర్థి నుండి మూడు లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు డబ్బులు వసూలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. నిరుద్యోగులను నిలువునా మోసం చేసింది బుద్ధ యోగ ఫౌండేషన్. ఫేక్ అపాయమెంట్ ఆర్డర్స్ ఇచ్చి ఇప్పటివరకు మూడు సంవత్సరాలు గడిచిన ఉద్యోగాలు ఇవ్వక,ఉద్యోగాలు ఇచ్చిన వారికి జీతాలు ఇవ్వక ముప్పు తిప్పలు పెట్టింది బుద్ధ యోగ ఫౌండేషన్. బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారి అనుమతితో నియమింపబడిన యోగా ఉపాధ్యాయులకు మూడు సంవత్సరాల కాలం గడచినా జీతాలు ఇవ్వక పోవడం చాలా దారుణం,బాధాకరం. ఇంటర్,డిగ్రీ చదివిన నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని రాజకీయ నాయకుల అండదండలతో దళారులు ఒక్కొక్క యోగా ఉపాధ్యాయుని దగ్గర రెండు లక్షలు,మూడు లక్షలు,ఐదు లక్షలు డబ్బులు వసూలు చేయటం జరిగింది. మీకు ఒక నెలకు 18,000వేలు, 25,000వేలు,30,000వేల రూపాయలు జీతం ఇస్తామని నమ్మబలికి,బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ద్వారా గుంటూరులో 45 రోజులు ట్రైనింగ్ ఇప్పించి రాష్ట్రం లోని వివిధ పాఠశాలల్లో యోగా ఉపాధ్యాయులుగా నియమించటం జరిగింది. మూడు సంవత్సరాల కాలం గడచినా జీతాలు ఇవ్వక పోవడంతో,ఆర్థికంగా కుటుంబ పోషణ విద్యార్థుల చదువులు, ఆరోగ్య సమస్యలతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని,అప్పులు చేసి రెండు లక్షలు, మూడు లక్షలు,ఐదు లక్షల రూపాయలు దళారులకు ఇచ్చారని,జీతాలు రాక, ఎప్పుడు వస్తాయో తెలియక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఆత్మకూరు డివిజన్ లో 30 మంది,ఉమ్మడి కర్నూలు జిల్లా లో 130 మంది,రాష్ట్ర వ్యాప్తంగా 3,000 వేల మంది బాధితులు ఉన్నారు.కావున వెంటనే వారికి జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని,చట్ట పరంగా బుద్ధ యోగ

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు అరెస్ట్ ....

**2,40,000లక్షల విలువగల**

**24.5 కేజీలు గంజాయి స్వాధీనం....**

**సీఐ జయచంద్ర ను**

**అభినందించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు....**

**ఆంధ్ర జేమ్స్ బాండ్ సాధిక్ అలీ రంగంలోకి**

**దిగితే గంజాయి స్మగ్లర్ల ఆట కట్....**





రేణిగుంట, : ఒడిశా నుండి కేరళకు గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు మహిళలను చాకచక్యంగా వ్యవహరించి రేణిగుంట సీఐ జయచంద్ర అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. రేణిగుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు జరిగిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి మాట్లాడుతూ పోలీసులకు అందిన సమాచారంతో సిఐ జయచంద్ర తమ సిబ్బందితో పట్టణంలోని చెక్పోస్ట్ వద్ద గల ఓ రెసిడెన్సి పై దాడులు నిర్వహించారన్నారు. ఈ దాడుల్లో పశ్చిమ బెంగాల్ చెందిన మామోని మొండల్(31) నమితా మొండాల్(37) ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రెండు సూట్ కేసుల్లో దాదాపు 2,45,000వేల రూపాయలు విలువగల 24.500 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుండి కేరళకు తరలించాలని ప్రయాణించగా మధ్యలో రేణిగుంట వద్ద దిగదామని సూచించినట్లు తెలిపారు. రేణిగుంట పోలీసులు చాకచక్యంతో వీరు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం తిరుపతి కోర్టుకు తరలించారు. ముద్దాయిలు తెలిపిన సమాచారం మేరకు త్వరలోనే ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేస్తామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే పోలీసులకి తెలపాలన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా ఈ సామాజిక సమస్యను రూపుమాపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు, స్టేషన్ రైటర్ గౌరీ నాయుడు, ఏఎస్ఐ పార్వతి, మహిళ కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

**సిఐ జయచంద్రను అభినందించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు..........**

రేణిగుంట సీఐ జయచంద్ర నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే గంజాయిపై ఉక్కు పాదం మోపారు. ఒడిస్సా నుండి కేరళకు తరలిస్తున్న గంజాయి తో పాటు ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూ క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సిఐ జయచంద్రను తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

**ఆంధ్ర జేమ్స్ బాండ్ సాధిక్ అలీతో గంజాయి స్మగ్లర్ల ఆటకట్..............**

రాష్ట్రంలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ముఖ్యంగా విద్యాసంస్థలను టార్గెట్ చేసుకొని విద్యార్థులు జీవితాల్ని సర్వనాశనం చేస్తున్నారు. గంజాయి బారినపడి ఎందరో విద్యార్థులు జీవితాలను సర్వనాశనం చేసుకున్నారు. జిల్లాలో గంజాయి స్మగ్లర్ల ఆట కట్టించాలంటే ఆంధ్రజేమ్స్ బాండ్ సాధిక్ అలీ రంగంలోకి దిగాల్సిందే. ఇప్పటికే ఎర్రచందనం స్మగ్లర్లు ఆట కట్టించి దేశ సరిహద్దుల నుండి ఎర్ర ముఠాలను గడగడలాడించి వారి ఆట కట్టించారు. దేవాస్ గజదొంగలపై ఉక్కు పాదం మోపి వాళ్ల చరిత్రను చించేశారు. ప్రస్తుతం గంజాయి స్మగ్లింగ్ ఉచ్చలవిడిగా జరుగుతుండడంతో తిరుపతి జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులు ఆంధ్ర జేమ్స్ బాండ్ సాధిక్ అలీనీ

## ముఖ్యమంత్రి కార్యాలయ ఆదేశాలతో పరుగులు తీసిన రెవెన్యూ సిబ్బంది



పుత్తూరు, : భూసమస్యనుపరిష్కరించాలంటూ ఉన్నతాధికారులకు వినతి ఇచ్చినా పట్టించుకోకపోవడంతో బాధితులు ముఖ్యమంత్రి కార్యాలయానికి వినతుల పంపించారు. దీంతో స్పందించిన సీఎం పేషీ కార్యాలయం వెంటనే జిల్లా కలెక్టర్‌కు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలందాయి. పుత్తూరు రూరల్ మండలం నేషనూరు పంచాయతీ గట్టు గ్రామంలోని గ్రామ కంఠం ప్రక్కన ప్రభుత్వ భూమి (మందబైలు) 59-5 సర్వే లో గల 76 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వ భూమి పై కన్నేసినా కొంతమంది కబ్జాదారులు ఆక్రమణకు పక్కా ప్లాన్ సిద్దం చేశారు. ఆ స్థలంలో ఉన్న పలు రకాలు చ్లైను కొట్టి 20 టన్నుల కలపను సొమ్ము చేసుకున్నారని స్థానిక గ్రామప్రజలు తెలిపారు. అయితే దీని గురించి గ్రామస్థుల ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో, వారు సీఎం కార్యాలయానికి తమ ఆవేదనను వినతుల రూపంలో పంపినారు. దీంతో స్పందించిన సీఎం కార్యలయం సంబంధింత జిల్లా కలెక్టర్కు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో స్పందించిన కలెక్టర్, కబ్జాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పుత్తూరు ఎమ్మార్వో వెంకటేశ్వర్లు గురువారం మంద బైలు భూమిని పరిశీలించి రెవెన్యూ అధికారులు సర్వేయర్ తో సర్వే చేయించి ఆ భూమిని ప్రభుత్వానికి చెందేటట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గ్రామకంఠం సర్వే నెంబర్ 60 లో 7 ఏకరాల 30 సెంట్లు భూమిని గ్రామానికి చెందేటట్లు, గతంలో సంబంధింత భూమికి సంబంధించి అనుభవంలో ఉన్న వారికే చెందేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మంద బైలు భూమిలో చెట్లు నరికి, సొమ్ముచేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విచారణ చేపడతామని ఎమ్మార్వో తెలిపారు.

## తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కలిసిన జనసేన నాయకులు







వరదయ్య పాలెం మే 15, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను సత్యవేడు నియోజకవర్గ జనసేన నాయకులు పలువురు కలిశారు.గురువారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో సత్యవేడు జనసేన నాయకులు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన నేతలు కలిసి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు,ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హస్త కళా చైర్మన్ డా పసుపులేటి హరిప్రసాద్ ను కూడా వారి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్,రాయల్, రెడ్డి శేఖర్,రూప్ కుమార్,రమేష్

# నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే నా లక్ష్యం

## మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం



నెల్లూరు : నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందించడమే లక్ష్యం అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. నెల్లూరులోని విఆర్ హైస్కూల్ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రంలోనే ఒక బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దుతానని అయన వెల్లడించారు. వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను గురువారం మంత్రి నారాయణ పరిశీలించారు. తొలగించిన భవనాల స్థానం లో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కాపౌండ్ వాల్ పటిష్టంగా నిర్మించాలని ఆదేశించారు. సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు పేద పిల్లల కోసం నగరం నడి బొడ్డు లో ఉన్న వీఆర్ హైస్కూల్ ను పునరుదరిస్తామని హామీ ఇచ్చానని, దాని ప్రకారం ఎన్ సి సీ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో నెల్లూరు నగరంలో 94 వేల ఇళ్లు ఉండగా 84 వేల ఇళ్ళు తిరిగానని, పేదపిల్లల చదువుల దుస్థితి స్వయంగా చూసిన తరువాత వాళ్లందరికీ కార్పొరేట్ తరహాలో విద్యాలయం ఏర్పాటు చెయ్యాలని ఆలోచన వచ్చింది అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువవున్న పిల్లలకే హైస్కూల్ లో అవకాశం కల్పిస్తామన్నారు. ఏడాదికి వెయ్యిమందిచొప్పున ఐదేళ్లకు ఐదువేల మంది పేదపిల్లలకు అడ్మిషన్ కల్పిస్తానన్నారు. స్కూల్ కు దగ్గరగా ఉన్న 6 నుండి 10 తరగతులు చదివే పిల్లలకు సైకిల్స్ ఇస్తామని ,మరి కొంత మందికి ఉచిత ట్రాన్స్పోర్ట్ కల్పిస్తామని, ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచిత పౌష్టికాహారం అందిస్తామన్నారు. కార్పొరేట్ ను తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాడుబడ్డ భవనాలు తొలగించి ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరు లోపు పనులన్నీ పూర్తవుతాయన్నారు.జూన్ 12 నాటికి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోనే మోడల్ స్కూల్ గా విఆర్సీ రూపాంతరం చెందబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,మున్సిపల్ కమిషనర్ నందన్ , మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి స్తానికనాయకులు ,కార్యకర్తలు,ఎన్సీసీ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు జిల్లా పర్యటన సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి ఆర్.అండ్.బి అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అతిథి గృహం పరిశుభ్రంగా, చూసేందుకు అందంగా ఉండాలని, మెయింటెనెన్స్ బాగుండాలని, సోఫాలు, ఫర్నిచర్, ఏసిలు మరమ్మతులు చేయాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డిఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్.అండ్.బి డిఈ కాటమయ్య, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఏడిఎస్ఓ జగన్ మోహన్ రావు, తహసీల్దార్లు హరికుమార్, బ్రహ్మయ్య, రియాజ్ భాష, ఆర్ఐ సందీప్, ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# మీరు చేసిన సాయం వల్లే చదువు కొనసాగిస్తున్నాం

యువనేత లోకేష్ కు విద్యార్థినుల కృతజ్ఞతలు

చదువు పూర్తయ్యే వరకు బాధ్యత తీసుకుంటానన్న లోకేష్

ఉత్తమ కార్యకర్త కుటుంబసభ్యులను సత్కరించిన యువనేత



గుంతకల్లు : కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను అన్నలా ఆదుకున్న యువనేత నారా లోకేష్ లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటామని గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. గుంతకల్లు నియోజకవర్గం శంకరబండకు చెందిన బోనాసి ప్రభాకర్ రెండో విడత కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోవడంతో ఆయన భార్య, కుమార్తెలకు ఏంచేయాలో పాలుపోలేదు. అప్పటికి పెద్ద కుమార్తె పురంధేశ్వరి బి.టెక్ ఫస్టియర్ చదువుతుండగా, మరో కుమార్తె స్నేహలత ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసింది. నంద్యాలలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో ప్రభాకర్ భార్య, కుమార్తెలు యువనేత లోకేష్ ను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. దీంతో చలించిన లోకేష్ ఆ ఇద్దరు బిడ్డలను తాను చదివిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పెద్దకుమార్తె పురంధేశ్వరికి ఫీజు తానే చెల్లిస్తూ చదివిస్తున్నారు. చిన్న కుమార్తె స్నేహలతను హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ కళాశాలలో డిగ్రీ చదివిస్తున్నారు. ప్రభాకర్ భార్య, కుమార్తెలు గురువారం గుత్తిలో మంత్రి లోకేష్ ను కలిసి తమ కుటుంబాన్ని కష్టకాలంలో ఆదుకున్నారంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఇద్దరు విద్యార్థినుల చదువు పూర్తయ్యే వరకు తాను అండగా ఉంటానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు.ఇదిలావుండగా పామిడికి చెందిన ఉత్తమ కార్యకర్త, యూనిట్ ఇన్చార్జి పివి శివకుమార్ యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయారు. గుత్తిలో ఉత్తమ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఆయన భార్య, కుమారుడ్ని పిలిపించి మంత్రి లోకేష్ ప్రత్యేకంగా సత్కరించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో

# రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర?త్వం

# భారీ వర్షాలపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు ప్రాంతంలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం నమోదు

పలు ప్రాంతాల్లోకి వరద నీరు

సహాయక చర్యలను ఫోన్ ద్వారా పర్యవేక్షించిన ఎమ్మెల్యే సునీత



అనంతపురం : అనంతపురం రూరల్ ప్రాంతం తో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో పలు కాలనీల్లోకి పెద్ద ఎత్తున నీరు చేరింది. అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీ ప్రజాశక్తి నగర్, సిపిఎం కాలనీ, బిజెపి కాలనీ అలాగే రాప్తాడు మండల పరిధిలోని కందుకూరు గ్రామ సమీపంలో ఉన్న సిపిఐ కాలనీలో నీరు పెద్ద ఎత్తున చేరింది. శిల్ప లేపాక్షి నగర్ లోనూ నీరు చేరి ప్రజలు అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సూచనలు చేశారు. అనంతరం వారికి ఇళ్లలో నిత్యవసరాలు తడిచిపోవడంతో ఉదయం, మధ్యాహ్నం అల్పాహారం, భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కాలనీల్లోకి వచ్చిన నీరుని వంకల్లోకి మరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మధ్యాహ్న సమయానికి కాలనీల్లో నీరు పూర్తిగా తగ్గేలా చూసారు. వరదనీటి కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. మరోవైపు రాప్తాడు జాతీయ రహదారి నుంచి కందుకూరుకు వెళ్లే మార్గంలో సీపీఐ కాలనీలోకి నీరు రావడం పట్ల కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ కల్వర్టును నిర్మిస్తే ఈ సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆమె ఈ విషయాన్ని కలెక్టర్ కు వివరించారు. కల్వర్టు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపట్ల కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారు.....

# 2వ రోజు ఘనంగా నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు

వెంకటాపురంలో గంగమ్మ, ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు

యల్లమ్మ దేవి అమ్మవారికి జ్యోతుల ఉత్సవం

శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకాలు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, కుటుంబ సభ్యులు, వందలాది మంది భక్తులు







రాప్తాడు : రామగిరి మండలం నసనకోట శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. గురువారం రోజు వెంకటాపురం గ్రామంలో గంగమ్మ, ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కనుల పండుగగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఉదయం అభిషేకాలు, హెూమాలు, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా కలశార్చనలు- వేదపారాయణము, మహన్యాసపూర్వక రుద్రాభిషేకము-యోగినీ మండల దేవతా ఆవాహనము, క్షేత్ర పాలక మండల దేవతా ఆవాహనము- రాశ్యాధి దేవతా ఆవాహనము - పంచామృతావాధివాసము నిర్వహించారు. ఆ తర్వాత శ్రీ మహాగణపతి హెూమం దుర్గా, సరస్వతి, లక్ష్మీ సూక్త పారాయణము, మంగళహారతి నిర్వహించారు అనంతరం సాయంత్రం గ్రామదేవతా రక్షాకవచస్తోత్ర పారాయణముతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం వెంకటాపురంలో యల్లమ్మ అమ్మవారికి జ్యోతులు సమర్పించే కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు శ్రీరామ్, వారి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. మరో మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండేలా చూడాలని నిర్వాహకులను ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రధాన ధ్యేయం!

గ్రామీణ ప్రాంతాలకూ ఉత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యం.

సాంకేతిక పరిజ్ఞానంతో శాఖల సామర్థ్యాన్ని పెంచాలి.


ఉద్యోగులు సేవా దృక్పథంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది - ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.



అమరావతి, : ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానున్న సందర్భంగా గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖలో సేవల పురోగతి, భవిష్యత్ ప్రణాళికల పై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అధ్యక్షత వహించారు. ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు మరియు ఇతర శాఖల సిబ్బంది సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ప్రభుత్వం, ఆరోగ్య రంగంలో అనేక కీలక మార్పులు తీసుకురాగా, ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సేవలందించేందుకు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి, వైద్య సదుపాయాలను గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ముందు సాగే దిశగా శాఖల పనితీరును సమీక్షించడం, లోపాలను గుర్తించి పరిష్కార మార్గాలు సిద్ధం చేయడం, ప్రతి ఉద్యోగి తన విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరమని మంత్రి స్పష్టం చేశారు. అలాగే, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాఖల సామర్థ్యాన్ని పెంచడం, కొలతకు లోబడి ఉండే లక్ష్యాలను నిర్దేశించడం, ఉత్తమ కార్యకలాపాల ప్రకటన ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన హితవు పలికారు. ప్రజల ఆరోగ్యం మన ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. నూతన ఆలోచనలు, ఉత్తమ పద్ధతులను తీసుకురావడం ద్వారా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు సాధించగలము. ప్రతి ఉద్యోగి ప్రజల పట్ల సేవా దృక్పథంతో పనిచేయాలి, అని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ మరింత సమర్థవంతమైన కార్యాచరణకు దిశానిర్దేశం చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్లో ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా, నాణ్యమైన స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# సాయం వెనక వ్యూహమేంటి?



'ఆపరేషన్ సిందూర్' మొదలైన తెల్లారే... ఈ నెల ఎనిమిదో తేదీన అమెరికా వైమానిక దళ అధికారుల బృందమొకటి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో దిగింది. 'ఆపరేషన్ సిందూర్' మొదలైన తెల్లారే... ఈ నెల ఎనిమిదో తేదీన అమెరికా వైమానిక దళ అధికారుల బృందమొకటి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో దిగింది. మన పొరుగునున్న మయన్మార్లోని రాఖైన్ ప్రాంతంలో అగ్రరాజ్య సైనిక కార్యకలాపాలు పెరగబోతున్నాయనేందుకు దీన్ని సంకేతంగా భావిస్తున్నారు. అసలు అక్కడ ఏం జరుగుతోంది? భారత్పై ఎలాంటి ప్రభావం ఉంటుంది? ఇండియా, పాకిస్థాన్ల మధ్య కాల్పుల విరమణ తన ఘనతేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొంటున్నారు. కానీ, అదే సమయంలో బంగ్లా-మయన్మార్ మధ్య అగ్రరాజ్యం కొత్త చిచ్చు రగల్చనుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాఖైన్ ప్రాంతంలో తలదాచుకుంటున్న రోహింగ్యాలకు మానవతా సాయం అందించే మిషతో అమెరికా బంగ్లాలో అడుగుమోపనుంది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్కు అగ్రరాజ్య అండదండలు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం.

### ఐరాస పేరుమీద...

ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్ను సందర్శించిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ అక్కడి కాక్స్ బజార్లోని రోహింగ్యా శరణార్థి శిబిరాలను సందర్శించారు. మయన్మార్లోని రాఖైన్ స్టేట్ నుంచి తరిమేయడంతో వీరంతా బంగ్లాకు తరలివచ్చారు. శరణార్థుల దుస్థితిపై ఈ ఏడాది సెప్టెంబరులో ఐరాస సర్వ ప్రతినిధి సభ చర్చించనుంది. ఆ లోగా రోహింగ్యాల కోసం బంగ్లా నుంచి రాఖైన్ స్టేట్ వరకు మానవతా సహాయ కారిడార్ను ఏర్పాటు చేయాలని గుటెరెస్ ప్రతిపాదించారు. ఆ వంకతోనే అమెరికా వైమానిక, సైనిక దళాధికారులు బంగ్లా వచ్చి కారిడార్ కోసం సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ కారిడార్ గురించి యూనస్ సర్కారు ప్రజలతోగానీ, రాజకీయ పార్టీలతోగానీ ముందుగా సంప్రదించకపోవడాన్ని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్పీ) తాత్కాలిక అధ్యక్షుడు తారిక్ రహమాన్ బహిరంగంగా తప్పుపట్టారు. బంగ్లా స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలను యూనస్ సర్కారు పణంగా పెడుతోందని విమర్శించారు. “బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని నేను కనుక అమెరికాకు అప్పగించి ఉంటే... ఇప్పటికీ అధికారంలో కొనసాగుతూ ఉండేదాన్ని” అంటూ పదవీచ్యుతురాలైన ప్రధానమంత్రి షేక్ హసీనా చెప్పడాన్ని ఇక్కడ గమనించాలి. మయన్మార్లోని రాఖైన్ స్టేట్ను ఆనుకుని ఉండే కాక్స్ బజార్ ప్రాంతానికి కేవలం తొమ్మిది కిలోమీటర్ల దూరంలోనే సెయింట్ మార్టిన్ ద్వీపం ఉంది. అక్కడ సైనిక, నౌకా స్థావరాన్ని ఏర్పాటుచేస్తే మలక్కా జలసంధి గుండా చైనా నౌకలపై నిఘా వేసి, యుద్ధ సమయాల్లో వాటి రాకపోకలను అడ్డుకోవచ్చన్నది అమెరికా వ్యూహం. ఇది చైనాకూ, దాని మద్దతుతో మయన్మార్లో అధికారంలో కొనసాగుతున్న సైనిక ప్రభుత్వానికీ బొత్తిగా గిట్టని వ్యవహారం.

### భారత్, చైనాలకు కీలకం...

మయన్మార్ సైనిక ప్రభుత్వంపై పోరాడుతున్న 'అరకాన్ ఆర్మీ' రాఖైన్ స్టేట్లోని మొత్తం 17 పట్టణాల్లో 13 చోట్ల ఆధిపత్యం సాధించింది. యావత్ గ్రామీణ ప్రాంతం ఇప్పుడు దాని ఆధీనంలోనే ఉంది. బంగ్లాదేశ్ వెంబడి 271 కిలోమీటర్ల సరిహద్దు భూభాగమూ అరకాన్ ఆర్మీ చేతుల్లోకే వెళ్లిపోయింది. రాఖైన్ స్టేట్ రాజధాని సిట్వేతో పాటు క్యాక్ప్యూ మాత్రమే ఇప్పుడు మయన్మార్ సైనిక ప్రభుత్వం చేతిలో ఉన్నాయి. ఈ రెండు రేవు పట్టణాలూ భారత్, చైనాలకు చాలా కీలకమైనవి. సిట్వే రేవు నుంచి మణిపుర్ వరకు కాలడాన్ బహువిధ రవాణా ప్రాజెక్టును దిల్లీ చేపట్టింది. డ్రాగన్ క్యాక్ప్యూ రేవు నుంచి యునాన్ రాష్ట్రం వరకు చైనా-మయన్మార్ ఆర్థిక నడవా(సిమెక్) ప్రాజెక్టు నిర్మిస్తోంది. క్యాక్ప్యూ ప్రత్యేక ఆర్థిక మండలాన్ని ఏర్పరచి అక్కడ డీప్సీ రేవునూ, ఆయిల్, గ్యాస్ పైపులైన్లనూ నిర్మిస్తోంది. తమ ప్రాజెక్టులు సజావుగా సాగడం కోసం భారత్, చైనాలు మయన్మార్ సైనిక ప్రభుత్వంతో సత్సంబంధాలు నెరపుతున్నాయి. అది రాఖైన్ స్టేట్లోని అరకాన్ ఆర్మీకి కంటగింపుగా మారింది. దీన్ని అమెరికా వాటంగా తీసుకుంటోంది. ఈ పరిణామం భారత్, చైనాలకు తలనొప్పులు తెచ్చిపెట్టవచ్చు.

### ఆయువుపట్టు మీద దెబ్బ

చైనాకు సిమెక్ కారిడార్ చాలా కీలకమైనది. డ్రాగన్ చమురు దిగుమతుల్లో 80శాతం మలయా ద్వీపకల్పం, ఇండోనేసియాల మధ్యనున్న ఇరుకైన మలక్కా జలసంధి గుండానే జరుగుతున్నాయి. దీన్ని ఎవరైనా అడ్డుకున్నా, ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవడానికే చైనా క్యాక్ప్యూ రేవు నుంచి తమ యునాన్ రాష్ట్రం వరకు చమురు, గ్యాస్ పైపులైన్లను నిర్మిస్తోంది. దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధిని అమెరికా దిగ్బంధించినా యునాన్-క్యాక్ప్యూ సిమెక్ కారిడార్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని డ్రాగన్ భావిస్తోంది. ఇక్కడ 'సిపెక్' గురించీ ప్రస్తావించాలి. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్లోని గ్వాదర్ వరకు సాగే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా(సిపెక్) అది. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధుశాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్లో భాగంగా గ్వాదర్ రేవు నిర్మిస్తున్నారు. సిమెక్, సిపెక్లను దిగ్బంధించడమంటే చైనా ఆయువుపట్టు మీద దెబ్బ కొట్టడమే అవుతుంది. ఇప్పటికే బలూచిస్థాన్లో సిపెక్ ప్రాజెక్టులపై దాడులు జరుగుతున్నాయి. రేపు అరకాన్ ఆర్మీ సిమెక్ మీద దాడి చేయదనే భరోసా ఏమీ లేదు. ఇదంతా చూస్తుంటే ఐరాస సూచనపై బంగ్లా నుంచి ఏర్పాటుచేసే మానవతా సహాయ కారిడార్ గుండా అరకాన్ ఆర్మీకి ఆయుధ, ఆర్థిక సాయం అందించి సిమెక్ను దెబ్బకొట్టాలన్నదే అమెరికా వ్యూహం కావచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. అదే నిజమైతే, ఈ కారిడార్ పరిస్థితి కూడా గాజా, అఫ్గానిస్థాన్ల మాదిరిగా తయారవుతుంది. దీన్ని నిరోధించడానికి చైనీస్ యునాన్ రాష్ట్ర గవర్నర్ బంగ్లాదేశ్ వచ్చి మంతనాలు జరిపారు. భారత్ కూడా అరకాన్ ఆర్మీని దగ్గర చేసుకోవాలని యోచిస్తోంది. మొత్తం మీద ఉపఖండంలో, మయన్మార్లో ప్రధాన రాజ్యాల ఆధిపత్య క్రీడ అంతకంతకు ముదురుతోంది.

# తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం

తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముళ్లు. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్క, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న



పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వద్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్చైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెద్తె గల గల. వాన వద్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వద్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిండరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో దొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కలుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు.

# మనం మనలా ఉండటమే విజయం



2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్‌ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు%ా%' లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్‌ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం. బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే. పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టుబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం. భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్‌ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం. పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్‌లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్లు'గా వారిని పెంచుతరు. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్‌లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్థామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహాటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్‌లు ఇది గమనించాలి. సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది. కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్‌లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉంటూ, మన దేశం మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్‌ను ఆర్మీ బేస్‌గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్‌కు అణు సాంకేతికత, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్‌ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనుక ఉన్న చీకటి కోణం. పాకిస్థాన్‌కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్తీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరఫున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్‌గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం. శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్‌ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయా రు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్దొగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్‌కు కశ్మీరీ విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో ప్రధాన పాత్ర వహించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి ఎలాంటి కృతజ్ఞత లేదు. ఎర్దొగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్పి స్తే ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక టెర్రరిస్ట్ నేషన్‌గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం! ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్‌తో కలిసి పనిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలలో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం. కుత్సిత కుల, మత రాజకీయాలకు దేశాన్ని బలి కానివ్వొద్దు. ఏయే కారణాలతో పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నామో, మనమూ వారిలా మారొద్దు. చైతన్యవంతమైన, సాంస్కృతిక విలువల పరిపుష్టితో విలసిల్లుదాం.

# కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం

స్నేహితురాలిని తోసేయడంతో మృతి కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి లక్నో: కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు. కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదుతులున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు



సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ కార్ట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం



తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాముళ్లు. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్క, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాఠానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వద్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్చైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెద్తె గల గల. వాన వద్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వద్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిండరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో దొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కలుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు. ఈ విధంగా తుపాకీ రాముని వేషం, పల్లె ప్రజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపద కళలలో విశిష్ఠమైన స్థానాన్ని సంపాదించుకున్నది.

# తల్లీకూతురి ప్రాణం తీసిన కూలర్.. కామారెడ్డి జిల్లాలో విషాదం



ఉక్కపోతతో ఉపశమనం పొందడానికి ఏర్పాటు చేసుకున్న కూలర్ తల్లీకూతురి పాలిట మృత్యుపాశమైంది. నిద్రిస్తున్న సమయంలో కూలర్‌కు కాలు తగలడంతో విద్యుత్తుషాక్‌కు గురై మృతిచెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద గుల్లా తండాలో చోటుచేసుకున్నది. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగుల్లా తండాకు చెందిన శంకబాయి (34), ఆమె కూతురు శివాణి (14) శుక్రవారం రాత్రి కూలర్ పెట్టుకొని నిద్రించారు. కూలర్‌లో ఏదో సమస్య వచ్చి దానికి విద్యుత్తు సరఫరా కాగా.. నిద్రలో ఉన్న శివాణి ఎడమ కాలు కూలర్ నీటి తొట్టెలో పడింది. దీంతో విద్యుత్తు షాక్‌తో ఆమె కాలు పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. శివాణి పక్కనే నిద్రిస్తున్న తల్లి శంకబాయికి శివాణి ద్వారా విద్యుత్తు షాక్ తగిలి ఆమెకూడా మృతి చెందింది. ఇంటి బయట నిద్రించిన శంకబాయి కుమారుడు ప్రతీక్ శనివారం తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లీచెల్లెలు మృతిచెంది ఉండటంతో స్థానికులకు వెంటనే విషయం చెప్పాడు. తండావాసులు వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేయించారు. శంకబాయి భర్త డ్రైవర్‌గా పని చేయడంతో ఆయన ఇతర ప్రాంతాలకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. మరో కూతురు బంధువుల వద్దకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. తల్లీకూతురు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా..




పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్‌ఎస్ పుర సెక్టార్ లో భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా.. పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్‌ఎస్ పుర సెక్టార్ భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ పోరాటంలో ఆర్మీకి చెందిన ఇద్దరు జవాన్‌లు, బీఎస్‌ఎఫ్ కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తోపాటు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా వీరమరణం పొందారు.

## ఈ నెల 28న ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్‌లో కార్మిక సంఘం ఎన్నికలు: కేపీఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్



సంగారెడ్డి : మెదక్ జిల్లా శివారులోని ఎంఆర్ఎఫ్ కంపెనీ ప్లాంట్‌లో కార్మిక సంఘం ఎన్నికలు ఈ నెల 28న నిర్వహించనున్నట్లు కేపీఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్ తెలిపారు. గురువారం సంగారెడ్డిలో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డిని కలిసిన అనంతరం ఆయన ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న కేపీఎస్ యూనియన్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 27వ తేదీన ప్లాంట్ ముందు గేట్ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద ఎత్తున హాజరై "టైగర్" గుర్తుపై ఓటు వేసి కేపీఎస్ యూనియన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేపీఎస్ యూనియన్‌కు ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) పూర్తి మద్దతు ప్రకటించినట్లు కూడా ఆయన తెలిపారు.

## సంగారెడ్డి, పటాన్‌చెరు టీడీపీ నియోజకవర్గ సమావేశం ఘనంగా నిర్వహణ



సంగారెడ్డి: : తెలుగు దేశం పార్టీ సంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గాల సమావేశం ఈ రోజు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆర్. శ్రీనివాస్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంటు టీడీపీ కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇళ్లేందుల రమేష్ మాట్లాడుతూ పహిల్వాన్ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశాన్ని కలచివేసిన ఈ ఘటనలో మృతులైన వీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రవాదులపై కఠినంగా వ్యవహరించాలని, దేశ భద్రతకు మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి టీడీపీ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. కమిటీల ప్రతిపాదనలను రాష్ట్ర పార్టీకి పంపే ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించామన్నారు. త్వరితగతిన గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను ఖరారు చేసి రాష్ట్ర పార్టీకి పంపాలని సూచించారు. రాష్ట్రంలో 21 ఏళ్లుగా అధికారాన్ని కోల్పోయినప్పటికీ, కార్యకర్తలు అంకితభావంతో పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని రమేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయాన్ని తెలంగాణలోనూ పునరావృతం చేయాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారి పాలనలో హైదరాబాద్ అగ్రగామిగా మారిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు పరిశీలకులు, మాజీ జడ్పీ చైర్మన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి పార్టీ పరిశీలకులు కరికే సత్యనారాయణ, నాయకులు బందెన్న గౌడ్, మల్లేశం యాదవ్, ప్రకాష్, హనుమంత్ రెడ్డి, మానయ్య గౌడ్, సూర్యప్రకాశ్, గోపాల్, రామచందర్ యాదవ్, అశోక్, రఫీక్, నహీం, అశోక్ కుమార్, నజీర్, చలపతి రావు, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి సర్కిల్ జోనల్ కమిషనర్ ని కలిసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్.



శేరిలింగంపల్లి: : శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి భోర్కాడే హేమంత్ ఐఎఎస్ ని వారి జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ వెంకటేష్ ముదిరాజ్ అనంతరం జోనల్ కమిషనర్ కి నియోజకవర్గంలోని సమస్యలపై వివరించడం జరిగింది సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కారం చేసే విధంగా ముందుకు సాగుతామని జోనల్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో టికెట్ ఛార్జీలను పెన్షన్ హైదరాబాద్ మెట్రో

### మెట్రో రైలు సేవలను ఉపయోగించే ప్రయాణికులు ఈ ఛార్జీల పెంపుపై అసంతృప్తి వ్యక్తం



హైదరాబాద్: : హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు భారీ షాక్ ఇచ్చింద. తాజాగా టికెట్ ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ఛార్జీలు మే 17 నుంచి అమలులోకి రానున్నాయి. ఆర్థిక నష్టాలు, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు హైదరాబాద్ మెట్రో తెలిపింది. కనిష్ఠ ఛార్జీని రూ.10 నుంచి రూ.12కు పెంచగా.. గరిష్ఠ ఛార్జీని రూ.60 నుంచి రూ.75కు పెంచారు. అయితే రోజూ మెట్రో రైలు సేవలను ఉపయోగించే ప్రయాణికులు ఈ ఛార్జీల పెంపుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో రద్దీ, ట్రాఫిక్ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు మెట్రోను ఆశ్రయించిన వారికి ఈ పెంపు ఆర్థిక భారంగా మారనుంది. హైదరాబాద్ మెట్రో ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా సంస్థ రూ.6,500 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గడం, నిర్వహణ ఖర్చులు పెరగడం, రుణ రీస్ట్రక్చరింగ్ ఒత్తిడి వంటి కారణాలతో ఈ నిర్ణయం తప్పనిసరైంది. అదనంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి స్కీమ్ (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) కారణంగా కొంతమంది ప్రయాణికులు మెట్రోను వదిలి బస్సులను ఎంచుకోవడం కూడా ఆదాయంపై ప్రభావం చూపిందని హైదరాబాద్ మెట్రో పేర్కొంది.

## గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ




గచ్చిబౌలి: : ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కో నిరుద్యోగి వద్ద రూ.2 లక్షలు వసూలు చేసిన ఫ్యూరోపాల్ క్రియేషన్స్ %ఒ% ఐటీ సొల్యూషన్స్ కంపెనీ ట్రైనింగ్ పూర్తయ్యాక నియామక పత్రాలు ఇస్తామని, 2 నెలలు ట్రైనింగ్ పేరుతో కాలయాపన చేశాక బోర్డు తిప్పేసింది, బాధితులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో 200 మంది బాధితులు ఫిర్యాదు చేశారు.

## భారత్‌లో ఆపిల్ ఉత్పత్తుల తయారీ వద్దు టిమ్ కుక్‌తో డొనాల్డ్ ట్రంప్

### భారత్‌లో ఆపిల్ ఉత్పత్తుల తయారీపై డొనాల్డ్ ట్రంప్ అభ్యంతరం

### తయారీని అమెరికాకు తరలించాలని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు సూచన



హైదరాబాద్:: గత ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో 22 బిలియన్ డాలర్ల ఐఫోన్ల ఉత్పత్తి చైనా నుంచి తయారీని భారత్‌కు తరలిస్తున్న ఆపిల్ భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ వ్యాఖ్య అగ్రశ్రేణి టెక్నాలజీ సంస్థ ఆపిల్ భారత్‌లో తమ ఉత్పత్తుల తయారీని విస్తరించడంపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌తో తాను ఈ విషయంపై మాట్లాడానని, భారత్‌లో తయారీ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని సూచించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. అమెరికాలోనే ఆపిల్ ఉత్పత్తులు తయారవ్వాలన్నది తన అభిమతమని ఆయన స్పష్టం చేశారు. ఖతార్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ, "నిన్న టిమ్ కుక్‌తో నాకు చిన్న సమస్య వచ్చింది. మీరు భారత్‌లో భారీగా ప్లాంట్లు నిర్మిస్తున్నారు. అలా భారత్‌లో నిర్మించవద్దు అని నేను చెప్పాను" అని వ్యాఖ్యానించినట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. భారత్ ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశాల్లో ఒకటని, అక్కడ అమెరికా ఉత్పత్తులు అమ్మడం చాలా కష్టమని ట్రంప్ పేర్కొన్నారు. తమతో చర్చల అనంతరం ఆపిల్ అమెరికాలో తయారీ కార్యకలాపాలను పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చైనాపై అమెరికా విధించిన సుంకాలు, దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో ఆపిల్ తన తయారీ కార్యకలాపాలను చైనా నుంచి ఇతర దేశాలకు, ముఖ్యంగా భారత్‌కు తరలిస్తున్న విషయం తెలిసిందే. గత మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ భారత్‌లో దాదాపు 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను ఉత్పత్తి చేసింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే దాదాపు 60 శాతం అధికం. 2025 చివరి నాటికి అమెరికాకు ఎగుమతి అయ్యే ఐఫోన్లలో ఎక్కువ భాగం భారత్ నుంచే రావాలని ఆపిల్ లక్ష్యంగా పెట్టుకుంది.

## ఆత్మాభిమానం తాకట్టు



తెలంగాణ ప్రభుత్వం అందాల పోటీల పేరిట ఆర్భాటం చేస్తూ, హడావుడి సృష్టిస్తున్నది. ఇందులో భాగంగా మన ఆడబిడ్డల ఆత్మాభిమానం, స్వాభిమానంతో ఆటలాడుతున్నది. బుధవారం నాడు రేవంత్‌రెడ్డి సర్కార్ మన ఆడబిడ్డలతో ప్రపంచ సుందరాంగుల పాదాలను కడిగించడం హేయమైన చర్య. రాణిరుద్రమదేవి, సమ్మక్క-సారక్క వంటి ధీర వనితలు ధిక్కార స్వరం వినిపించిన ఓరుగల్లు వేదికగా మన ఆడబిడ్డలను అవమానించడం అత్యంత ఖండనీయం. ఈ చర్యను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మా రెడ్డి, కోవ లక్ష్మి లేఖ రాశారు. ఆ లేఖ పూర్తి పాఠం.

### గౌరవనీయులైన శ్రీమతి సోనియాగాంధీ గారికి,

నాలుగున్నర కోట్ల ప్రజలకు అంతులేని దుఖాన్ని కలిగించి న ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి తెలంగాణ ఆడపడుచులమైన మేము ఈ లేఖ రాస్తున్నాం. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ పోరాటం, అసంఖ్యాక అమరవీరుల త్యాగం గురించి మీకు తెలుసు. అయితే, మీ పార్టీకి చెందిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గారు మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగి, తుడిచే పనులకు తెలంగాణ మహిళలను ఉపయోగించడం అత్యం త దుర్మార్గమైన చర్య. బానిస ప్రదర్శించే చర్యగానే తెలంగాణ సమాజం భావిస్తున్నది. తెలంగాణ ఆడబిడ్డల స్వాభిమానాన్ని అందాల పోటీదారుల పాదాల చెంత ఉంచి తెలంగాణ సంస్కృతిని అవమానించడం క్షమించరాని నేరం. మా తెలంగాణ ఆడపడుచులతో విదేశీ మహిళల కాళ్లు కడిగించడం మా రాష్ట్ర ప్రజల మనసును తీవ్రంగా బాధించింది. ఇలాంటి పనులు మహిళా సాధికారత పేరిట జరగడం దారుణం. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి మహిళను, ప్రతి కుటుంబాన్ని ఈ ఘటన తీవ్రంగా కలిచివేస్తున్నది. రేవంత్‌రెడ్డి చర్యలు తెలంగాణ సంప్రదాయాలను అవమానించడమే కాక, ప్రపంచం ముందు మా నేల ఖ్యాతిని మంటగలిపాయని తీవ్ర ఆవేదనతో తెలియజేస్తున్నాం. తెలంగాణ ఆడపడుచులు ఈ నేల స్వాభిమానానికి నిదర్శనం. వయసుతో సంబంధం లేకుండా ఆడబిడ్డల కాళ్లు మొక్కడం ఈ నేల సంప్రదాయం. తన కూతుళ్లను ఈ గడ్డ ఎంతలా గౌరవిస్తుందో చెప్పడానికి ఈ సంప్రదాయమే నిదర్శనం. అలాంటి మా ఆడబిడ్డలతో విదేశీ మహిళల కాళ్లు కడిగించడమనేది రేవంత్ వికృత వ్యక్తిత్వానికి సాక్ష్యం. రేవంత్ చర్యలు తెలంగాణ స్ఫూర్తిని అర్థం చేసుకోలేని అజ్ఞానాన్ని, ఎవరినో సం తోషపెట్టడానికి ఈ నేల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే దాస్య మనస్తత్వాన్నే చూపిస్తాయి. రజాకార్ల, దొరల దౌర్జన్యం అయితేనేమీ, ఉమ్మడి ఏపీలో అనుభవించిన వివక్ష అయితేనేమీ, అణచివేత ఏ రూపంలో ఉన్నా ఈ నేల నిరంతరం ప్రతిఘటిస్తుంది. తెలంగాణ ఉద్యమం అనేది రాష్ట్ర ఏర్పాటు కోసమే కాదు, ఇది మా ఆత్మగౌరవాన్ని చాటడానికి, మా సంస్కృతిని కాపాడుకోవడంతో పాటు మా తెలంగాణ బిడ్డల సాధికారత కోసం జరిగిన మహాపోరాటం అన్న సంగతి గుర్తెరగాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం గళమెత్తిన ఆశావర్కర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం సాగించిన దుశ్శాసన పర్వాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మరిచిపోదు. మా సోదరి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ముఖ్యమంత్రే స్వయంగా నిండు సభలో ఘోరంగా అవమానించారు. అంతేకాకుండా, బెటాలియన్ పోలీసుల భార్యలు తమ భర్తలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా సచివాలయం ముందు నిరసన తెలిపినప్పుడు, వారిపై కూడా అత్యంత కిరాతకంగా జులుం ప్రదర్శించారు. మహిళా జర్నలిస్టులను 'బట్టలు ఊడదీసి కొడతాం' అని బెదిరించడం.. ఈ ఘటనలు రేవంత్‌రెడ్డి మహిళా వ్యతిరేక, నియంతృత్వ ధోరణులకు సాక్ష్యాలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వికృత సంస్కృతికి ప్రతిబింబాలు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో దళిత, గిరిజన ఆడబిడ్డలపై పోలీసులు అర్ధరాత్రి జరిపిన అకృత్యాలను సాటి మహిళలుగా మేం ఎన్నటికీ మరిచిపోలేం. ఆ బాధిత మహిళలకు న్యాయం దక్కాలన్న ఉద్దేశంతో ఢిల్లీలోని మహిళా కమిషన్, మానవహక్కుల కమిషన్ వరకు వెళ్లి మేం పోరాడాం. ఆ సంస్థలు తప్పుబట్టినా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇంకా బుద్ధి రాలేదు. వస్తుందన్న నమ్మకం రాష్ట్రంలో ఎవరికీ లేదు. మేడమ్, గత 17 నెలలుగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి, రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాలరాస్తూ, అడుగడుగునా తెలంగాణ స్వాభిమానాన్ని దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్నది. ఎన్నికల సమయంలో మహిళల సంక్షేమం కోసం గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది. మహాలక్ష్మి పథకం కింద ప్రతీ మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని, ప్రతీ విద్యార్థినికి స్కూటీ ఇస్తామని రకరకాల హామీలిచ్చింది. ఏడాదిన్నర గడిచినా ఈ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. రేవంత్‌రెడ్డి ఈ వాగ్దానాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు. తద్వారా తెలంగాణ మహిళలను దారుణంగా మోసం చేశారు. ఓవైపు తెలంగాణ దివాలా తీసిందని, ఖజానా పూర్తిగా ఖాళీ అయిపోయిందని, అప్పుల కోసం వెళ్తే దొంగను చూసినట్టు చూస్తున్నారని తన చేతకానితనాన్ని బయటపెట్టుకున్న ముఖ్యమంత్రి.. మరోవైపు అందాల పోటీల కోసం ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేయడం తెలంగాణ మహిళలను మాయమాటలతో మోసం చేయడమేనని తేలిపోయింది. ఇలాంటి ఆర్భాటాల కోసం రూ.200 కోట్లు వెచ్చించడం కంటే, ఆ మొత్తాన్ని మహిళల సంక్షేమం, విద్య, ఉపాధి కోసం ఉపయోగించి ఉంటే రాష్ట్ర ఆడబిడ్డలకు నిజమైన గౌరవం దక్కేది. మాకు బాగా గుర్తుంది. తెలంగాణ ఏర్పడినప్పుడు 'ఇది ఆత్మగౌరవానికి సంకేతంగా నిలవాలి' అని మీరు ఆకాంక్షించారు. ప్రతినిత్యం ఆడబిడ్డల ఆత్మాభిమానంతో ఆటలాడుతున్న ముఖ్యమంత్రిని ఇంకా వెనకేసుకొస్తారా అనేది కాంగ్రెస్ పార్టీ తేల్చుకోవాలి. ఈ సర్కారు చర్యలు అధికార దుర్వినియోగం, మహిళల పట్ల ఉన్న చులకనభావాన్ని ప్రతిబింబిస్తాయి. తెలంగాణ తల్లులు, అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ%ా% తెలంగాణ మహిళలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త ఇళ్ల మంజూరపై కీలక ప్రకటన



హైదరాబాద్: : తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సొంత ఇళ్లు కల్పించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత వేగవంతం కానుంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గంలో ఏటా 3,500 ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని, ఈ లెక్కన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు సొంత ఇల్లు అందుతుందని ఆయన పేర్కొన్నారు. "గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని పదేళ్లపాటు ప్రజలను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకంపై దృష్టి సారించి, అర్హులైన పేదలందరికీ గూడు కల్పించే దిశగా చర్యలు చేపట్టింది," అని భట్టి వివరించారు.

## సోషల్ మీడియాలో చేస్తున్న మితిమీరిన చేష్టలపై వీసీ సజ్జనార్ ఆగ్రహం...




హైదరాబాద్:: సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందేందుకు కొందరు వ్యక్తులు చేస్తున్న మితిమీరిన చేష్టలపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, ప్రాంగణాల్లో కామెడీల పేరుతో సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడాన్ని ఏమాత్రం సహించేది లేదని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ గట్టిగా హెచ్చరించారు. ఇలాంటి 'వెర్రి కామెడీ'లతో నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం తగదని ఆయన హితవు పలికారు. ఈ మేరకు బస్సు కండక్టర్ తో ఓ యువకుడు ప్రాంక్ చేస్తున్న వీడియోను సజ్జనార్ పంచుకున్నారు. "ఇలాంటి సోషల్ మీడియా పిచ్చి చేష్టలపై పోలీస్ శాఖ సహకారంతో చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు. ప్రజా రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదని, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన సూచించారు..

## 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం




శేరిలింగంపల్లి: : ప్రభుత్వం విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి మాట్లాడుతూ తమ విద్యార్థులైన జి.ప్రణయ్ రెడ్డి 493/500, యస్.నికుంజ్ విశాల్ 493/500, ఆథినాథ్ జె నాయర్ 492/500, కె. నిషాంత్ 491/500, చింతా నిష్రా 491/500, మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారని తెలిపారు.ఇదేవిధంగా 489 మార్కులు ఒక్కరికి, 488 మార్కులు ఏడు మంది విద్యార్థులకు, 487 మార్కులు తొమ్మిది మంది విద్యార్థులకు, 486 మార్కులు పదిమంది విద్యార్థులకు,ఇలా 470 మార్కుల పైన 34 మంది విద్యార్థులు సాధించారని, పాఠశాల యావరేజ్ మార్కు 437/500, మ్యాథమెటిక్స్ మరియు హిందీ సబ్జెక్టులలో వందకి వంద మార్కులు కూడా విద్యార్థులు సాధించాలని తెలిపారు. వీటితో పాటుగా 100 శాతం పాస్ పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించి మరో మారు తమ సత్తా చాటారనీ, అందుకుగాను విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆమె పాఠశాలకు ఆహ్వానించి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ తన పిల్లలను అన్ని రకాలుగా తీర్చిదిద్ది, ఇంత మంచి రిజల్ట్స్ సాధించేలా చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు . శ్రీ చైతన్య యాజమాన్యం వారు ఈ అద్భుతమైన రిజల్ట్స్ సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

## తెలంగాణ ఆడపడుచులమైన మేము ఈ లేఖ

దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ పోరాటం, అసంఖ్యాక అమరవీరుల త్యాగం గురించి మీకు తెలుసు. అయితే, మీ పార్టీకి చెందిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గారు మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగి, తుడిచే పనులకు తెలంగాణ మహిళలను ఉపయోగించడం అత్యం త దుర్మార్గమైన చర్య. బానిస ప్రదర్శించే చర్యగానే తెలంగాణ సమాజం భావిస్తున్నది. తెలంగాణ ఆడబిడ్డల స్వాభిమానాన్ని అందాల పోటీదారుల పాదాల చెంత ఉంచి తెలంగాణ సంస్కృతిని అవమానించడం క్షమించరాని నేరం. మా తెలంగాణ ఆడపడుచులతో విదేశీ మహిళల కాళ్లు కడిగించడం మా రాష్ట్ర ప్రజల మనసును తీవ్రంగా బాధించింది. ఇలాంటి పనులు మహిళా సాధికారత పేరిట జరగడం దారుణం. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి మహిళను, ప్రతి కుటుంబాన్ని ఈ ఘటన తీవ్రంగా కలిచివేస్తున్నది. రేవంత్‌రెడ్డి చర్యలు తెలంగాణ సంప్రదాయాలను అవమానించడమే కాక, ప్రపంచం ముందు మా నేల ఖ్యాతిని మంటగలిపాయని తీవ్ర ఆవేదనతో తెలియజేస్తున్నాం. తెలంగాణ ఆడపడుచులు ఈ నేల స్వాభిమానానికి నిదర్శనం. వయసుతో సంబంధం లేకుండా ఆడబిడ్డల కాళ్లు మొక్కడం ఈ నేల సంప్రదాయం. తన కూతుళ్లను ఈ గడ్డ ఎంతలా గౌరవిస్తుందో చెప్పడానికి ఈ సంప్రదాయమే



# అత్తా కోడళ్లంటే ఎలా ఉంటారు.?

తెలుగు సీరియల్స్‌లో చూపించినట్లు

నిత్యం ఘర్షణలు.. కక్షలు.. పోటీతత్వమే గుర్తుకొస్తుంది కదా.?

కానీ బాలీవుడ్ నటి సమీరా రెడ్డి.. వాళ్లత్తమ్మ మంజ్రీ వార్దే..

ఈ స్టీరియోటైప్‌లను తుంగలో తొక్కి

ఏంటి స్వాతి రెడ్డి పాటలో ఇంత మీనింగు ఉందా.. వామ్మో కళ్లల్లో నీళ్లు తెప్పించేసారు భయ్యా.. మీనింగ్ తెలిస్తే సచ్చిపోతాం ప్రేమ.. గౌరవం.. సహకారంతో నిండిన ఒక అద్భుతమైన బంధాన్ని నిర్మిస్తున్నారు. ట్రెండ్‌ను ఫాలో అవడం కాదు.. కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్న ఆధునిక అత్తా కోడళ్ల కథా కమామీషు.. లెట్స్ గాలో.!! ఈ జిరాక్స్ షాపు ఓనర్ తెలివితేటలు చూస్తే షాక్ అవ్వాల్సిందే.. ఇది ఎక్కడి పబ్లిసిటీ రా బాబు.. అసలు తగ్గేదేలే "అత్తమీది కోపం దుత్తమీద చూపించే కోడలు".. "కోడలు గృహ ప్రవేశంతో గంగా ప్రవేశం చేసే అత్త".. వంటి సామెతలు ఎన్నో విన్నాం. కానీ.. ఇక్కడ చెప్పుకోబోయే అత్తా కోడళ్లు అలా కాదు.





వాళ్లెవరో అనామకులు కూడా కాదు. బాలీవుడ్ హీరోయిన్.. టాలెస్ట్ ఉమన్ సమీరా రెడ్డి అత్తాకోడళ్ల ముచ్చట.వావ్.. అచ్చం మనిషి మెదడులా ఆలోచించే కంప్యూటర్.. అమెరికన్ పరిశోధకుల సరికొత్త ఆవిష్కరణ!సాసీ సాసూ.. మెస్సీ మామా.. సమీరా వాళ్ల అత్త మంజ్రీ వార్దే వయసు 75 సంవత్సరాలు. ఆ వయసులో ఎలా ఉంటారో తెలుసు కదా? కానీ మంజ్రీ చాలా అప్డేటెడ్. ఈ తరం అమ్మాయిల్లా ఉంటుంది. చాలా యాక్టివ్ కూడా. ఒక రకంగా ఆమె ఒక మోడ్రన్ అత్త. సమీరా గురించయితే మనకు తెలిసిందే. వీళ్లిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి కంటెంట్‌తో సందడి చేస్తుంటారు. "సాసీ సాసూ.. మెస్సీ మామా"గా న్స్టాలో ఫేమస్ వీళ్లు. మ్యాచింగ్ డ్రెస్ వేసుకోవడం నుంచి ఫుట్‌బాల్‌పై బాండింగ్ వరకు అత్తా కోడళ్లు అనేకన్నా ఫ్రెండ్స్ అనే విధంగా ఉంటాయి వీరి యాక్టివిటీస్. సమాజం మెప్పు కోసం కాకుండా వ్యూయర్స్ మొఖమ్మీద చిరునవ్వు కోసమే వీరి కంటెంట్ ఉంటుంది.

### స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం సమీరా సంతోషం

మంజ్రీ వార్దే పెద్దగా బయట కనిపించే వ్యక్తి కాదు. కానీ కొవిడ్-19 తనలోని కొత్త కోణాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సమీరాకు షూట్స్ లేవు. మంజ్రీకి వేరే పనులు లేవు. ఇంట్లో ఇద్దరూ ఖాళీగా టీవీలో సీరియల్స్ చూసుకుంటూ ఎన్నిరోజులు కూర్చుంటారు.? అందుకే అత్తను డ్యాన్స్ చేయమని సమీరా కోరింది. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఈ వయసులో అద్భుతమైన డ్యాన్స్ చేసి అదరగొట్టింది మంజ్రీ. కొత్త అంశాల పట్ల ఆమెకు ఆసక్తి ఎక్కువట. అప్పట్లో ఈ వీడియోతో ఇంటర్నెట్ సంచలనంగా మారిపోయింది. ఒక్క వీడియోతో 1,00,000 ఫాలోవర్లు వచ్చారు. సమీరా ఆనందంతో ఉప్పొంగిపోయింది.

### వ్యక్తిత్వాలు వేరైనా..

సమీరా.. మంజ్రీ వ్యక్తిత్వాలు భిన్నమైనవి. మంజ్రీకి స్పైసీ ఫుడ్ అంటే ఇష్టం. సమీరాకు అది నచ్చదు. మంజ్రీ లౌడ్ సంగీతాన్ని ఇష్టపడుతుంది. సమీరా శాంతమైన రాగాలను కోరుకుంటుంది. మంజ్రీ రంగు రంగుల దుస్తులు ధరిస్తే.. సమీరా మోనోక్రోమ్‌ను ఎంచుకుంటుంది. కానీ ఈ వ్యతిరేకతలను అధిగమించి వారి బంధం కొనసాగుతుంది. ఒకరి ఇష్టాలను మరొకరు గౌరవిస్తారు. 60 ఏళ్ల వయసులో మోడలింగ్ ప్రారంభించిన మంజ్రీ.. స్త్రీ స్వాతంత్ర్యం.. ప్రసావనంతర డిప్రెషన్ వంటి అంశాలపై గట్టిగా నిలబడ్డ సమీరా.. ఒకరికొకరు ధైర్యంగా ఉంటూ ఐక్యతను చాటుతున్నారు.

### నీకు నేను.. నాకు నువ్వూ..

ఇంటికొచ్చిన అతిథులకు సమీరా వంట చేసిపెట్టదు. చాక్లెట్.. ఆల్మండ్ ప్రాలిన్ డిసర్ట్‌ను మాత్రం వడ్డిస్తుంది. ఎందుకంటే ఆమెకు వంట చేయడం పెద్దగా రాదు. మంజ్రీ తనను అర్థం చేసుకొని అన్నీ తానే చేసిపెడుతుంది. "పెళ్లయ్యాక వంట రాదా.. అమ్మాయిలు వంట చేయపోతే ఎలా" అని ఎప్పుడూ అనలేదు. "ఇష్టమైతే చేయొచ్చు.. లేకపోతే లేదు" అని అంటుంది మంజ్రీ. ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకు వెళ్తున్నారు. ఒకరి బలహీనతను మరొకరు అర్థం చేసుకుంటారు. "స్త్రీ జనోద్ధరణ అనేది స్పీచులిస్తే జరగదనీ.. అది ముందు మన ఇంటి నుంచే మొదలవ్వాలని" ఇద్దరూ అంటున్నారు.

### మనం మనలా ఉండాలి..

ప్రసవానంతరం సమీరా ఆత్మ విశ్వాసం కోల్పోయింది. బరువు విపరీతంగా పెరిగింది. సమాజం ఆమె గురించి రకరకాలుగా మాట్లాడింది. ఆమె డిప్రెషన్లోకి వెళ్లిపోయింది. అప్పుడు మంజ్రీయే సమీరాకు ధైర్యం చెప్పింది. "ఇది తాత్కాలికం. మనం సమాజం ఆశించే రూపంలో ఉండాల్సిన అవసరం లేదు. ఆత్మ విశ్వాసం ఒక్కటే మనల్ని ముందుకు నడిపిస్తుంది" అని వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఇప్పుడు వీళ్లిద్దరూ గోవాలోని తమ ఇంట్లో ప్రకృతి మధ్యన ఒకరికొకరు సలహాలిస్తూ గడుపుతున్నారు. కొత్త కొత్త కంటెంట్ ఇస్తూ స్త్రీ స్వతంత్ర్యం.. ఆత్మవిశ్వాసం సందేశాన్నిస్తూ అత్తా కోడళ్లకు సరికొత్త




## ఓటీటీకి వచ్చేసిన.. బసిల్ జోసెఫ్

# వెరైటీ డార్క్ కామెడీ థ్రిల్లర్! ఎలా ఉందంటే

సరిగ్గా నెల రోజుల క్రితం మలయాళంలో థియేటర్లలో విడుదలై మిక్సడ్ టాక్ తెచ్చుకుని రూ.20 కోట్లు కలెక్ట్ చేసిన డార్క్ కామెడీ థ్రిల్లర్ చిత్రం మరణ మాస్ వరుస హిట్ చిత్రాలతో దూసుకుపోతున్న బసిల్ జోసెఫ్ హీరో. ఇప్పటికే ఈ సంవత్సరం ప్రవింకూడు షప్పు పొన్‌మ్యాన్ వంటి రెండు వైవిధ్యభరిత చిత్రాలతో మెప్పించిన బసిల్ జోసెఫ్ ఈ చిత్రంలో మరో కొత్త పాత్రలో కనిపించడం విశేషం. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.మలయాళ అగ్ర హీరో టొవినో థామస్ నిర్మించిన ఈ మూవీలో రాజేష్ మాధవన్, అనిష్మా అనిల్ కుమార్, సురేష్ కృష్ణ, సిజు సన్నీ, బాబు ఆంటోని కీలక పాత్రల్లో నటించగా శివప్రసాద్ దర్శకత్వం వహించాడు. ఇక కథ విషయానికి వస్తే.. కేరళలోని ఓ విలేజ్‌లో ఓ వ్యక్తి ఊర్లో వయసు మళ్లిన వారిని చంపి వారి నోట్లో ఆరటి పండు పెట్టి వదిలేసి పోతుంటాడు. దీంతో ఆ ఊర్లో భయాందోళనలు ఉంటాయి. మరోవైపు పోలీసులు హంతకుడి కోసం వెతికే పనిలో ఉంటూ అతనికి బనానా కిల్లర్ అని పేరు పెపడతారు. మరోవైపు హీరో (లూక్) చేసే పనుల వల్ల ఆ ఊరు జనం విసుగు చెంది తలా కొంత డబ్బు జమ చేసి లూక్‌ను విదేశాలకు పంపాలని అన్ని సిద్ధం చేసి ఫ్లైట్ టికెట్ సైతం బుక్ చేసి ఉంచుతారు. అదే సమయంలో లూక్‌కు లవర్ బ్రేకప్ చెబుతుంది. అయితే ఓ రాత్రి లుక్ లవర్ బస్సులో వెళ్తుండగా ఓ కొంటె వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తిచంగా తన దగ్గర ఉన్న పెప్పర్ స్ప్రే చేస్తుంది. దాంతో ఆ ముసలి వ్యక్తి మరణిస్తాడు. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో పాటు అసలు సీరియల్ కిల్లర్ కూడా ఉంటాడు. కాసేపటికి లూక్ ఆ బస్సులోకి వస్తాడు. వారంతా కలిసి డెడ్ బాడీని ఎవరికి తెలియక ముందే అక్కడి నుంచి మాయం చేయాలని స్మశానికి తీసుకెళతారు. కానీ అక్కడ చనిపోయిన ముసలి వ్యక్తి తన చిన్నప్పుడు తప్పిపోయిన తండ్రి అని బస్సు కండక్టర్ గుర్తించి అక్కడ పూడ్చడానికి ఒప్పుకోడు. తిరిగి మరో ప్రాంతానికి బయలుదేరుతారు. కానీ నిమిషనిమిషానికి పరిస్థితులు చేజారుతుండడంతో అసలు సీరియల్ కిల్లర్ బస్సులోనే ఉన్నాడని గుర్తించే సమయానికి ఆ కిల్లర్ ఆ డెడ్‌బాడీతో వారికి చెప్పకుండా వెళ్లిపోతాడు. ఆ డెడ్ బాడీకి హీరో షర్టు ఉండడంతో ఎక్కడ దొరికిపోతామోనని ఆ కిల్లర్ కోసం వెతుకుతుంటారు, మరోవైపు హీరోనే కిల్లర్ అంటూ ప్రకటించి పట్టిస్తే 10 లక్షలు ఇస్తామంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో చాలామంది హీరో కోసం



వెతుకుతూ ఉంటారు. ఈక్రమంలో హీరో గ్యాంగ్ సీరియల్ కిల్లర్‌ను పట్టుకుందా, ఆ కిల్లర్ డెడ్‌బాడీని ఎందుకు కిడ్నాప్ చేశాడు, పోలీసులు ఏం చేశారనే ఆసక్తికరమైన కథకథనాలతో సాగుతుంది. సినిమాలో ఎక్కడా అసభ్యత, అశ్లీలత ఎక్కడా లేవు ఇంటిల్లిపాది హాయిగా కలిసి చూసేయవచ్చు. ఓ ఐదారు పాత్రల చుట్టూనే సినిమా తిరుగుతూ ఆకట్టుకుంటుంది. అక్కడక్కడ బాగా లాగ్ చేసినా ఓ వైరైటీ సినిమా చూసిన ఫీలింగ్ ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే.. చాలామందికి సినిమా ఎక్కడ కష్టమే. మలయాళీలకు తగ్గట్టుగా వారికి నచ్చేవిధంగా, అక్కడి సామాజిక పరిస్తితులపై అవగాహన ఉన్నవారికి సినిమా బాగా అర్ధమయ్యే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా పోలీసాఫీసర్ ఇంట్రడక్షన్ సీన్‌లో ఓ లెవల్‌లో బిల్డప్ ఇచ్చి చివరకు తన కుక్క తప్పిపోయిందని ఏడ్చే సీన్ సినిమాకే హైలెట్. ఇక హీరో, విలన్, పోలీస్ ఆఫీసర్ల క్యారెక్టర్ల ఎంపిక కూడా అలానే ఉంటుంది. సునిశిత హాస్యం ఉంటూనే దాని వెనకాల మరెవరినో రోస్టింగ్ చేసినట్లు ఉంటుంది. ఈ సినిమా ఇప్పుడు సోనీ లివ్ ఓటీటీలో మలయాళంతో పాటు తెలుగు ఇతర దక్షిణాది భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. కాస్త డిఫరెంట్ సినిమా చూడాలనుకునే వారు ఈ వెకెండ్ మీ వాచ్ లిస్టులో ఈ ఈ మరణ మాస్ చిత్రం పెట్టుకోవచ్చు.



# మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఎవరు.? సీనియర్ హీరోయిన్లు దండయాత్ర..





గ్యాప్ ఇచ్చాం కదా అని మ్యాప్‌లో కనబడకుండా పోతాం అనుకుంటున్నారేమో..? ఒక్కసారి మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఇచ్చేదెవరు.. ఎదురు నిలబడేదెవరు అంటున్నారు సీనియర్ హీరోయిన్లు. వాళ్లు అంటున్నారని కాదు గానీ.. నిజంగానే సీనియర్స్ అంతా టాలీవుడ్‌పై మూకుమ్మడి దండయాత్ర చేస్తున్నారు. మరి వాళ్ల కాన్ఫిడెన్స్ ఏంటో ఎక్స్‌క్లూజివ్‌గా చూద్దామా..? సీనియర్ హీరోయిన్లంతా మరోసారి తమ తడాఖా చూపించడానికి రెడీగా ఉన్నారు. కాస్త గ్యాప్ ఇచ్చినట్లే కనిపిస్తున్నారు గానీ ఒక్కొక్కరి ప్లానింగ్ మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ఉంది. పుష్ప 2 తర్వాత చిన్న బ్రేక్ ఇచ్చిన రష్మిక.. గాళ్ ఫ్రెండ్, రెయిన్ బో లాంటి ఫీమేల్ సెంట్రిక్ లతో రానున్నారు. వీటితో పాటు విజయ్ దేవరకొండతో ఓ చేయనున్నట్లు తెలుస్తుంది. సమంత సైతం చాలా రోజుల తర్వాత టాలీవుడ్‌పై ఫోకస్ పెంచేసారు. నిర్మాతగా చేసిన తొలి శుభం మొన్న మే 9న విడుదలైంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగానే తెలుగులో ఇకపై గ్యాప్ లేకుండా నటిస్తానన్నారు స్యామ్. కథల కోసం చూస్తున్నట్లు తెలిపారు. సొంత ప్రొడక్షన్‌లో చేస్తున్న మా ఇంటి బంగారం షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. నయనతార రేసులో లేనట్లే కనిపిస్తారు గానీ ఈమె వస్తే మిగిలిన హీరోయిన్స్ అంతా సైడ్ ఇవ్వాల్సిందే. చిరంజీవి, అనిల్ రావిపూడి లో ఈమె హీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈ కోసం 15 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇదే చెప్తుంది నయన్ రేంజ్ ఏంటనేది..? రెండేళ్లకో చేసినా నయనతార క్రేజ్ అలా ఉంటుంది మరి. త్రిష కూడా తెలుగులో బిజీగానే ఉన్నారు. చిరంజీవి విశ్వంభరలో హీరోయిన్‌గా నటిస్తున్నారు ఈ బ్యూటీ. దాంతో పాటు మరో కోసం చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తి క్లారిటీ రానుంది. ఇక మృణాళ్ ఠాకూర్ కాస్త గ్యాప్ తీసుకుని అల్లు అర్జున్ ఫైనల్ చేసారు. వీళ్ళతో పాటు అనుష్క ఘాటీతో కమ్ బ్యాక్ ఇవ్వనున్నారు. మొత్తానికి సీనియర్ హీరోయిన్స్ అంతా సాలిడ్ కమ్ బ్యాక్ ప్లాన్ చేస్తున్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com